www.vaarthavedhikasurya.com

PRGI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి : 1 | సంచిక : 265 | శుక్రవారం, ఫిబ్రవరి 20, 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాస చారి | పేజీలు : 8 | వెల : 5-00 |
|---|---|---|---|---|---|---|
| Yadadri Bhuvanagiri | Volume:1 | Issue:265 | Friday, February 20, 2026 | Editor: POLOJU SRINIVASA CHARY | Pages : 8 | Rs: 5.00 |




## మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్‌లకు సన్మానం...


మోత్కూరు, ఫిబ్రవరి 19 (వార్తా వేదిక సూర్య): ఇటీవల మోత్కూరు మున్సిపల్ ఛైర్మెన్, వైస్ చైర్మన్లుగా ఎన్నికైన గడ్డం స్వప్న, పల్లెర్ల వెంకన్న లకు గురువారం నాడు స్వర్ణకారుల సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారులు అక్కేనపల్లి వెంకటాచారి,సత్యం మనోహర్, మోత్కూర్ జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఏఐ నియంత్రణ మన చేతుల్లో ఉండాలి

- కృత్రిమ మేధ ప్రజలకు అందుబాటులోకి రావాలి
- మానవాళికి ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యం కావాలి
- నాగరికత దిశ మార్చిన నిప్పు, లిపిలాంటిదే ఏఐ కూడా!
- భారత్ ఏఐలో భయాన్ని కాదు.. అదృష్టాన్ని చూస్తోంది
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ
- కృత్రిమ మేధకు సంబంధించి 'మానవ్' విజన్ ఆవిష్కరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: నానాటికీ విస్తరిస్తున్న కృత్రిమ మేధ పరిజ్ఞానం కొన్ని పెద్ద దేశాలకో, అంతర్జాతీయ కంపెనీలకో మాత్రమే పరిమితం కాకూడదని.. దాన్ని అందరికీ అందుబాటులోకి తేవాలని.. ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. అయితే దానిపై నియంత్రణ మాత్రం మన చేతుల్లోనే ఉండాలని ఆయన స్పష్టం చేశారు. "ఏఐకి మనం పూర్తిస్థాయిలో అవకాశం ఇవ్వాలి. కానీ నియంత్రణ మాత్రం మన చేతుల్లోనే ఉంచుకోవాలి.. అచ్చం జీపీఎ?సలాగా. అది మనకు మార్గాలను సూచిస్తుంది. కానీ ఎలా వెళ్లాలనే తుది నిర్ణయం మనదే కదా" అని వివరించారు. ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో గురువారం ప్రసంగించిన మోదీ.. ప్రపంచ జనాభాలో ఆరో వంతు మందికి ప్రాతినిధ్యం వహిస్తున్న భారత్‌లో ఈ సదస్సు జరగడం ఇండియాకే కాక, గ్లోబల్ సౌత్‌కు గర్వకారణమన్నారు. వ్యవసాయం, భద్రత, దివ్యాంగులకు సహాయం వంటి అంశాలకు సంబంధించి ఈ సమ్మిట్‌లో పలు కంపెనీలు ప్రదర్శించిన పరిష్కారాలు 'మేడ్ ఇన్ ఇండియా' శక్తికి, దేశ ఆవిష్కరణ సామర్థ్యాలకు శక్తివంతమైన ఉదాహరణలని పేర్కొన్నారు. ఈ సదస్సులో 3 భారత కంపెనీలు తమ స్వంత ఏఐ మోడళ్లను, యాప్‌లను ప్రారంభించాయని చెప్పడానికి తాను గర్విస్తున్నానన్నారు. ఏఐ వినియోగం మానవాళికి ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా (హ్యూమన్ సెంట్రిక్‌గా) ఉండాలని అభిప్రాయపడ్డారు. "మానవ చరిత్రలో ప్రతి కొన్ని శతాబ్దాలకూ ఒక మలుపు వస్తుంది. అది నాగరికత దిశను, అభివృద్ధి వేగాన్ని, మనం ఆలోచించే, అర్థం చేసుకునే, పనిచేసే విధానాలను సమూలంగా మార్చేస్తుంది. మనం అటువంటి మార్పుల గుండా ప్రయాణిస్తున్నప్పుడు దాని అసలైన ప్రభావాన్ని అరుదుగా గుర్తిస్తాం. రాళ్లను రాపిడి చేసినప్పుడు తొలిసారిగా వచ్చిన నిప్పురవ్వలు నాగరికతకు పునాది అవుతాయని అప్పుడు ఎవరూ ఊహించలేదు. మాట లిపిగా మారినప్పుడు రాతపూర్వక జ్ఞానం భవిష్యత్ వ్యవస్థలకు వెన్నెముక అవుతుందని ఎవరూ అంచనా వేయలేదు. ఎలాంటి తీగలూ లేకుండా (వైర్‌లెస్) సంకేతాలు మొదటిసారి ప్రసారమైనప్పుడు.. ఏదో ఒకనాటికి ప్రపంచమంతా రియల్ టైమ్‌లో అనుసంధానమవుతుందని ఎవరూ ఊహించి ఉండరు. కృత్రిమ మేధ కూడా అలాంటి మార్పే. ఏఐ యంత్రాలను తెలివైనవిగా మారుస్తోంది.



మానవ సామర్థ్యాన్ని అనేక రెట్లు పెంచుతోంది. అయితే.. ప్రస్తుత తరంతో పాటు, భవిష్యత్ తరాలకు మనం ఎటువంటి ఏఐని అందిస్తామో కూడా ఆలోచించాలి" అని పేర్కొన్నారు. ఏఐ పట్ల భారతదేశ దృక్పథాన్ని ఈ సదస్సు ఇతివృత్తం (సర్వజన హితాయ, సర్వజన సుఖాయ.. అంటే, అందరి సంక్షేమం, అందరి సంతోషం)లో స్పష్టంగా ప్రతిబింబిస్తుందని ఆయన స్పష్టం చేశారు. కృత్రిమ మేధను అందరితో పంచుకుంటేనే, దాని కోడ్ అందరికీ అందుబాటులో ఉంటేనే (డెమొక్రటైజేషన్) అది మానవాళికి నిజంగా మేలు చేయగలదని భారత్ విశ్వసిస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈమేరకు.. ఆయన కృత్రిమ మేధకు సంబంధించిన 'మానవ్' విజన్‌ను ఆవిష్కరించారు. "మానవ్‌లో ఎం అంటే.. మోరల్, ఎథికల్ సిస్టమ్స్. అంటే నైతిక విలువలు, మార్గదర్శకాల ఆధారంగా ఏఐ అభివృద్ధి చెందాలి. ఏ అంటే అకౌంటబిల్ గవర్నెన్స్ (జవాబుదారీపాలన). పారదర్శకమైన నిబంధనలు, పటిష్ఠ పర్యవేక్షణ ఉండాలి. ఎన్ అంటే నేషనల్ సావర్నిటీ (జాతీయ సార్వభౌమాధికారం). అంటే.. సృష్టించినవారికే డేటా చెందుతుంది. ఏ అంటే యాక్సెసిబుల్ అండ్ ఇంక్లూజివ్ (అందుబాటు, సమ్మిళితం). అంటే.. ఏఐపై ఏ ఒక్కరికో గుత్తాధిపత్యం ఉండకూడదు. అందరికీ వృద్ధికారకంగా ఉండాలి. వి అంటే వ్యాలీడ్, లెజిటిమేట్ (చెల్లుబాటు, చట్టబద్ధత). అంటే.. ఏఐ ఇచ్చే సమాచారం చట్టబద్ధంగా (ఆయా దేశాల చట్టాలకు లోబడి), ధ్రువీకరించదగినదిగా ఉండాలి. ఈ 21వ శతాబ్దపు ఏఐ ఆధారిత ప్రపంచంలో మానవ సంక్షేమానికి.. భారతదేశం రూపొందించిన ఈ 'మానవ్' విజన్ ఒక ప్రధానమైన లంకెగా ఉంటుంది" అని ప్రధాని వివరించారు. ఏఐని చూసి భయపడేవారు, దాంట్లో అదృష్టాన్ని చూసేవారు ఉంటారని.. ఏఐని చూసి భారత్ భయపడట్లేదని, దాన్నొక అదృష్టంగా, రేపటికి కార్యాచరణ ప్రణాళికగా చూస్తోందని ఆయన స్పష్టం చేశారు.

### భారత్ ఆలోచన భిన్నం..

దశాబ్దాల క్రితం ఇంటర్నెట్ ప్రారంభమైనప్పుడు అది ఎన్ని ఉద్యోగాలను సృష్టిస్తుందో ఎవరూ ఊహించలేదని.. ఏఐ విషయంలోనూ అదే జరుగుతుందని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. కొన్ని దేశాలు, కంపెనీలు ఏఐని తమ వ్యూహాత్మక ఆస్తిగా భావిస్తాయని.. దాన్ని రహస్యంగా అభివృద్ధి చేయాలనుకుంటాయని.. కానీ భారత్ అందుకు భిన్నంగా ఆలోచిస్తుందన్నారు. "ఏఐ కోడ్స్ బహిరంగంగా ఉండి, అందరూ పంచుకుంటే.. లక్షలాది మంది యువ మేధావులు వాటిని మరింత సురక్షితంగా, మెరుగ్గా మార్చగలరు. ఏఐని ప్రపంచంలోని అందరి శ్రేయస్సు కోరేలా అభివృద్ధి చేయడానికి మనం కృతనిశ్చయంతో ఉందాం" అని పిలుపునిచ్చారు.

అలాగే.. ఏఐ దుర్వినియోగంపైనా ప్రధాని ఆందోళన వెలిబుచ్చారు. డీప్‌ఫేక్ వీడియోలు, కల్పిత కంటెంట్ సమాజాలను అస్థిరపరుస్తున్నాయని.. డిజిటల్ ప్రపంచంలో కంటెంట్ వాస్తవమైనదా, ఏఐ సృష్టించిందా తెలిపే వాటర్‌మార్కింగ్స్ ఉండాలని అభిప్రాయపడ్డారు. సాంకేతికతలో మొదటి నుంచే నమ్మకాన్ని అంతర్భాగం చేయాలన్నారు. ఈ ఏఐ యుగంలో పిల్లల భద్రత విషయంలోనూ మరింత అప్రమత్తంగా ఉండాలని, పాఠశాల పాఠ్యప్రణాళికను రూపొందించినంత జాగ్రత్తగా.. ఏఐ విషయంలో పిల్లలకు మార్గదర్శకత్వం చేయాలన్నారు. కాగా.. ప్రధాని ప్రసంగాన్ని ఏఐ సహాయంతో 11 భారతీయ భాషలతోపాటు బధిరులకు అర్థమయ్యేలాగా సైగల భాషలోకి అప్పటికప్పుడు అనువదించడం విశేషం.



## హామీల అమలుకు నిధులు కేటాయించాలి

### సీఎం రేవంత్‌కు కేటీఆర్ లేఖ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగలేఖ రాసారు. బహిరంగ లేఖను రాయడానికి ప్రధాన కారణం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతుంది. ఇప్పటికీ కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 95 శాతం పెండింగ్ లోనే ఉన్న నేపథ్యంలో.. ఈ సారైన బడ్జెట్లో కేటాయింపులు చేయాలి. లేకపోతే తెలంగాణ సమాజం ఇంకా ఓపికపట్టే ప్రసక్తే లేదని గుర్తుచేస్తున్నాను. ఈసారి బడ్జెట్ లో అయినా ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నానని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చి వాటి అమలను పక్కన పెట్టారు. రెండు బడ్జెట్లలో హామీల అమలు కోసం కేటాయింపులు చేయని ప్రభుత్వం? ఈ బడ్జెట్లో అయినా నిధులు కేటాయించాలి. ముఖ్యంగా ఆరు గ్యారెంటీలో హామీ ఇచ్చిన మహిళలు, వృద్ధులు, విద్యార్థి, యువత, రైతన్నల కోసం భారీగా నిధులు కేటాయించాలని అన్నారు.

డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చిన మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలి. ఆయా వర్గాలకి రెండు సంవత్సరాలుగా ఎగగొట్టిన హామీలను, కాంగ్రెస్ ఇస్తామని చెప్పిన నిధుల బకాయిలకు ఈ బడ్జెట్లో కేటాయింపులు చేయాలి. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దాని నిలబెట్టుకోవాలి. ఈసారి కూడా హామీల అమలకు నిధులు కేటాయించకుంటే ప్రజల తరఫున ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తాం. 2026-2027 బడ్జెట్లో 6 గ్యారెంటీలు, 420 హామీలు, డిక్లరేషన్ల కింద ఇచ్చిన వాగ్దానాల అమలుకు తగిన నిధులు కేటాయించకపోతే, ఎక్కడికక్కడ మోసకారి కాంగ్రెస్ ను ప్రజలపక్షాన నిలదీస్తామని హెచ్చరించారు.


## హైడ్రా యాక్షన్..

### పదేళ్ల సమస్యకు పరిష్కారం..

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): హైదరాబాద్‌లోని చట్నీస్ పంజాగుట్ట బ్రాంచ్‌లో దశాబ్ద కాలంగా నెలకొన్న వివాదానికి హైడ్రా అధికారులు తెరదించారు. చట్నీస్ హోటల్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా మూసివేసిన మెట్ల మార్గాన్ని హైడ్రా అధికారులు గురువారం తెరిపించారు. పదేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యపై హైడ్రా తీసుకున్న నిర్ణయం స్థానికంగా పెద్ద చర్చకు దారితీసింది.

**వివాదానికి కారణమిదే..?**

పంజాగుట్టలోని చట్నీస్ హోటల్ నిర్వాహకులు భవనంలోని పై అంతస్తులకు వెళ్లే మెట్ల మార్గాన్ని నిబంధనలకు విరుద్ధంగా మూసివేసి అడ్డంకులు




సృష్టించారని బాధితులు ఆరోపించారు. ముఖ్యంగా కరోనా లాక్‌డౌన్ సమయం నుంచి పైఅంతస్తుల్లోని ఇతర యజమానులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, పూర్తిగా తమ గుప్పిట్లోకి తీసుకున్నారని తెలిపారు. గత పదేళ్లుగా భవనంలోని ఇతర యజమానులు తమ వ్యాపారాలకు, రాకపోకలకు ఆటంకం కలుగుతోందని జీహెచ్ఎంసీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని తెలిపారు. అయితే ఈ సమస్యపై బాధితులు ఇటీవల హైడ్రా అధికారులను ఆశ్రయించారు. ఫిర్యాదును స్వీకరించిన హైడ్రా బృందం ఇవాళ క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, వెంటనే ఆ మెట్ల మార్గాన్ని తెరిపించారు. హైడ్రా రాకతో తమ సమస్య పరిష్కారానికి మార్గం సుగమం అయిందంటూ బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మల్లికార్జున ఖర్గేతో తెలంగాణ కాంగ్రెస్ నేతల భేటీ..

### పలు కీలక అంశాలపై చర్చ..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19,(వార్త వేదిక సూర్య): ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఇవాళ (గురువారం) సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఖర్గే చర్చించారు. రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై రెండు గంటల పాటు ఖర్గే సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారెంటీల్లో.. మెజారిటీ అమలు చేశామన్నారు. తమ ప్రభుత్వానికి ఇంకా మూడేళ్ల సమయం ఉందని చెప్పారు. హామీలన్నీ అమలు చేసి శభాష్ అనిపించుకుని, మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో రూ.8 లక్షల కోట్లు అప్పుపెట్టారని ఆరోపించారు. ఉన్న నిధుల్లో తమ ప్రభుత్వం పథకాలన్నింటినీ చాకచక్యంగా అమలు చేస్తోందని చెప్పుకొచ్చారు.

**నామినేటెడ్ పదవుల భర్తీ..**



మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ మంత్రివర్గాన్ని కాంగ్రెస్ హై కమాండ్ అభినందించిందని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. 80 శాతం ప్రజలు సంతృప్తితో ఉన్నారని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ విధివిధానాలను ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారని వివరించారు. వరి ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థాయిలో ఉందని.. మిగతా పంటలను ప్రోత్సహించాలని ఖర్గే చెప్పారని అన్నారు. ఈ సమావేశంలో భవిష్యత్తులో అనుసరించాల్సిన అంశాలపై ఖర్గే సూచనలు చేశారని తెలిపారు. ఆహ్లాదకర వాతావరణంలో ఈ భేటీ జరిగిందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర మంత్రుల అభిప్రాయాలను పెద్దలు విన్నారన్నారు. అన్ని అంశాలపై తమకు దిశానిర్దేశం చేశారని తెలిపారు. మార్చి మొదటి వారంలో నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని స్పష్టం చేశారు.

**అన్ని హామీలను అమలు చేస్తాం..**

మార్చి 15వ తేదీ కల్లా పార్టీ పదవులను భర్తీ చేస్తామని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు. అన్ని గ్యారెంటీలను అమలు చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని తెలిపారు. రాజ్యసభ ఎన్నికలపై రెండు, మూడు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డిని, తనని పిలిచి మాట్లాడతామని ఖర్గే అన్నారని తెలిపారు. మంత్రివర్గ విస్తరణ అంశం చర్చకు రాలేదన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశం చర్చకు వచ్చిందని, ఈ విషయంపై అధిష్టానం పెద్దలు త్వరలోనే ఆయన్ను పిలిచి మాట్లాడతామని అన్నారని చెప్పుకొచ్చారు.

## కొత్త పార్టీపై కవిత కీలక ప్రకటన

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారు.

భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం చేయడం లేదని



విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్‌గా ఉంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని,సైద్ధాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించవద్దన్నారు కవిత.



ఉమా వెంకట సుబ్బలక్ష్మి హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్ -1 అధ్యక్షురాలు



ఎం.రాంగోపాల్‌రెడ్డి హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్-3 అధ్యక్షులు



హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్-3 అధ్యక్షులు రాంగోపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న న్యాయవాదులు, సిబ్బంది

# రెండోసారి బాధ్యతలు

**వినియోగదారుల కమిషన్‌లో అధ్యక్షులు, సభ్యుల పదవీ పొడిగింపు**

**మొత్తం 11 మందికి నాలుగేండ్లు ఏండ్లు సర్వీస్‌ను పొడిగించిన ప్రభుత్వం**

**ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన అధ్యక్షులు, సభ్యులు**

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (వార్త వేదిక సూర్య):
తెలంగాణ రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లోని వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ల అధ్యక్షులు, సభ్యులను మరో నాలుగు ఏండ్ల సర్వీస్‌ను పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 11 (ఇద్దరు చైర్మన్, 9మంది మెంబర్లు) మందిని తిరిగి నియమించడంలో బుధవారం నుంచి వారు విధుల్లో పాల్గొన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం 2019 ప్రకారం నియమాకాలు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరు నాలుగేండ్లు లేదా అంతకు ముందు 65 ఏండ్లు పూర్తి అయ్యేవరకు విధుల్లో కొనసాగుతారని పేర్కొన్నారు.

నియామకం అయ్యే వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:?
పదవీ బాధ్యతలు స్వీకరించే ముందు, వారు ఈ క్రింది వాటిని సమర్పించాలని ప్రభుత్వం కొన్ని నిబంధనలు పెట్టింది.

1.సూచించిన ప్రొఫార్మాలో ఫారం?1లో పదవీ ప్రమాణం మరియు గోప్యతా ప్రమాణం ఫారంలో ఒక అండర్‌టేకింగ్ చేసి సభ్యత్వం పొందాలి.
2. శారీరక దృఢత్వ సర్టిఫికేట్ ఇవ్వాలి.
3. అతని/ఆమె ఆర్థిక లేదా ఇతర ప్రయోజనాల ఆస్తులు మరియు అప్పుల ప్రకటన చేయాలి
4. రాష్ట్ర కమిషన్ లేదా జిల్లా కమిషన్ సేవ నుండి పదవీ విరమణ చేసిన తర్వాత వారు ఆ కమిషన్ ముందు ప్రాక్టీస్ చేయకూడదు.
5. జిల్లా కమిషలలో ఈ అధికారిక హోదాల్లో పనిచేస్తున్నప్పుడు వారు ఎటువంటి మధ్యవర్తిత్వ పనిని చేపట్టకూడదు.
6. పదవి నుండి విరమించుకున్న తేదీ నుండి రెండు సంవత్సరాల కాలానికి, రాష్ట్ర కమిషన్ లేదా జిల్లా కమిషన్ ముందు జరిగే విచారణలలో పార్టీగా ఉన్న ఏ వ్యక్తిలోనైనా లేదా వారి నిర్వహణ లేదా పరిపాలనకు సంబంధించిన ఏదైనా ఉద్యోగాన్ని అంగీకరించకూడదు.

**మొత్తం 11 మంది నియామకం..**

1. ఉమా వెంకట సుబ్బలక్ష్మి హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్ ?1 అధ్యక్షురాలిగా
2. ఎం.రాంగోపాల్‌రెడ్డి హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్ 3 అధ్యక్షులుగా
3. ఆర్.నారాయణ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా వినియోగదారుల కమిషన్ మెంబర్‌గా
4. కె.చంద్రశేఖర్ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా వినియోగదారుల కమిషన్ మెంబర్‌గా
5. గజ్జల వెంకటేశ్వర్లు మెదక్ జిల్లా వినియోగదారుల కమిషన్ మెంబర్‌గా
6. మక్యం విజయ కుమార్ మెదక్ జిల్లా వినియోగదారుల కమిషన్ మెంబర్‌గా
7. ఐ.నాగేశ్వర రావు నిజామాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్ మెంబర్‌గా
8. వి.జనార్ధన్ రెడ్డి వరంగల్ జిల్లా వినియోగదారుల కమిషన్ మెంబర్‌గా
9. సి.సంధ్య రెడ్డి వరంగల్ జిల్లా వినియోగదారుల కమిషన్ మెంబర్‌గా
10. కె.విజయలక్ష్మి నిజామాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్ మెంబర్‌గా
11. సుమ వల హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్2 మెంబర్‌గా తిరిగి నియమితులయ్యారు.

**ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు..**

హైదరాబాద్ జిల్లా వినియోగదారుల ఫోరం 1 అధ్యక్షురాలు ఉమా వెంకట సుబ్బలక్ష్మి, హైదరాబాద్ జిల్లా వినియోగదారుల ఫోరం-3 అధ్యక్షులు ఎం.రాంగోపాల్‌రెడ్డి బుధవారం మీడియాతో మాట్లాడారు. తమ నియమకానికి కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, హైకోర్టు రిజిస్ట్రార్, తోటి ఉద్యోగులకు, న్యాయవాదులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**మరిన్ని ఏర్పాట్లు అవసరం..**

**- హైదరాబాద్ జిల్లా వినియోగదారుల ఫోరం-3 అధ్యక్షులు ఎం.రాంగోపాల్‌రెడ్డి**

నాలుగేండ్ల పాటు ఇక్కడ విధులు నిర్వహించానని, చాలా మంది కోర్టులపై నమ్మకంతో వస్తారు అలాంటి వారందిరికీ న్యాయం చేసేలా ప్రతి రోజూ కృషి చేస్తున్నాం. వారికి ఫిర్యాదు విషయంలో ఏమైన సలహాలు కావాలన్న, వారికి తెలియకపోయినా మా సిబ్బంది కూడా వారికి సహాయం చేస్తూ అవగాహన కల్పిస్తున్నాం. అయితే ఇక్కడ కొన్ని వసతలు అవసరం ఉన్నాయి. సిబ్బంది కొరత కానీ, ఫర్నిచర్ కానీ, పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తే ఫిర్యాదు దారులకు మరింత న్యాయం చేస్తామని ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నా. అదేవిధంగా ఫిర్యాదుదారులు తాము కొన్న ప్రతి వస్తువుకు బిల్లు తీసుకోవాలి, లేదంటే నష్టపోతారు. చాలా మంది తాము కొన్న వాటికి ఎలాంటి బిల్లులు తీసుకోకుండా వినియోగదారుల కమిషన్‌ను సంప్రదిస్తున్నారు. అలాంటి వారికి న్యాయం జరగడంలో ఆలస్యం అవుతుంది.





# యూరియా యాప్ రద్దుకై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

**బారీగా హాజరైన రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ ఫిబ్రవరి 19(వార్త వేదిక సూర్య):
ఆన్లైన్ యూరియా బుకింగ్ విధానం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, బుకింగ్ చేసినా యూరియా అందకపోవడం వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులు మరియు అధికారుల నిర్లక్ష్యంపై నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంగడిపేట గెట్ వద్ద నిర్వహించిన మహా రైతు ధర్నా కార్యక్రమం పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

రాష్ట్రంలో యూరియా తో రైతులు తీవ్ర ఇబ్బందులు రైతులు పడుతున్నారని ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్టు ఉందని ఆయన అన్నారు

రైతులు యూరియా కోసం అరిగోస పడుతుంటే కనీసం ఈ ప్రభుత్వానికి చలనము లేదు

కెసిఆర్ చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ ఆనాటి రోజుల్లో తెచ్చింది రైతు రాజ్యం కాదు కాంగ్రెస్ పార్టీ దగారాజ్యం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే పాత రోజులు యాది కొస్తదని ఆనాడే కేసీఆర్ ఎప్పుడు అన్నారు



కెసిఆర్ అన్న మాటనే నిజమైందని రైతులు గుర్తు గుర్తు చేసుకుంటున్నారని రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అన్నారు రుణమాఫీ పూర్తి చేయకుండా రైతులకు మోసం చేశారు. రైతులకు 15వేల రూపాయలు రైతు భరోసా అని చెప్పి ఉన్న రైతులకు రైతుబంధు కొట్టారు

వడ్లకు రైతుకు 500 బోనస్ అని చెప్పి దాని ఊసి లేదు

రైతు వ్యవసాయానికి 24 గంటల కరెంటు అని చెప్పి రోజు నాలుగైదు సార్లు కోతలు పెట్టడం జరుగుతుంది

మహిళలకు నెలకు 2500 ఏమయ్యాయి తులం బంగారం ఎక్కడ పోయింది ఇంట్లో అవ్వ తాతలకు నెలకు 4000 రూపాయలు ఇస్తామని చెప్పిన పింఛన్ ఏమైపోయింది

ఫోను వాడడం వల్ల సరిగా తెలియని రైతులు ఆండ్రాయిడ్ ఫోన్లు ఫెర్టిలైజర్ ఈ యాప్ ని ఉపయోగించి ఓటిపి లాంటివి చేసి ఎలా యూనియని బుక్కు చేసుకోగలుగుతారా అని ఆయన ప్రశ్నించారు

యూరియా ఆఫ్‌తో కాకుండా డైరెక్టర్‌గా రైతులకు యూరియా అందించాలీ

యూరియా యాప్ వల్ల రైతులు మరియు విషంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వివరిస్తూ 90 శాతం మంది రైతులు ఫర్టిలైజర్ యాప్ ని వేయించుకోలేక పోతున్నారు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంగడిపేట గేటు వద్ద నిర్వహించిన మహా రైతు ధర్నా కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేసినారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల పార్టీ అధ్యక్షులు వల్లపు రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మాజీ సింగల్ ఇండో డైరెక్టర్లు వార్డు నెంబర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.





# మనవాదుల గుండెల్లో సింహ స్వప్నం

**ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి**

మహేశ్వరం ఫిబ్రవరి 19 వార్త వేదిక సూర్య
శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జన్మదిన మహేశ్వరం లో శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్, ఫిబ్రవరి 19, 1630న శివనేరి కొండ కోటలో జన్మించారని, ప్రముఖ మరాఠా యోధుడు, పశ్చిమ భారతదేశంలో మరాఠా సామ్రాజ్య స్థాపించారన్నారు..వారి జ్ఞాపకార్థం గ్రామపంచాయతీ పరిధిలోని క్రౌన్ సిటీ వెంచర్ పార్కులో దాదాపు 14 వందల మొక్కలను జిహెచ్ఎంసి సహకారంతో నాటమని అన్నారు.

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య, దేవాలయ చైర్మన్ అల్లె కుమార్, బహుజన బంధు కటికల శ్రీహరి, ఉప సర్పంచ్ జోరాల రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లె బిక్షపతి, మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, సీనియర్ నాయకులు టింగ్లికారి నాగేశ్వర్, కాట్నం పర్వతాలు, కావలి చంద్రయ్య, పెయ్యల భూషణం, వార్డు సభ్యులు మక్కాజి, మహేందర్, శ్రీశైలం, సంజీవ, సన్నీ, పరమేష్, శ్రీశైలం, వీరబాబు, క్రిష్ణ, రుకేశ్, అగమయ్యా, భిక్షపతి, లాజర్, శ్రీశైలం, సుభాష్, కృష్ణ, పాండు నాయక్, మల్లేష్, శంకర్, హరిలాల్, ఆజిబాబా, చెందు, దేవేందర్, చందు, మహేందర్, రాజు, సందీప్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

చౌటుప్పల్ ఫిబ్రవరి 19 వార్తా వేదిక సూర్య): జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గురువారం చౌటుప్పల్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఎఫ్ పి ఎస్ టి మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి గురువారావు స్థానిక పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శివ కుమార్, కోమటిరెడ్డి నరసింహారెడ్డి మరియు టాలెంట్ టెస్ట్ ఇంచార్జ్ వి ఏ కె జోషి మరియు మహేందర్ రెడ్డి మరియు ఇతర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతి జి.చరణ్ జడ్పీహెచ్ఎస్ చౌటుప్పల్ ద్వితీయ బహుమతి ఎల్. శ్రీజ జడ్.పి.హెచ్.ఎస్ తంగడిపల్లి సాధించారు. విద్యార్థులకు కోమటిరెడ్డి నరసింహారెడ్డి నగదు బహుమతి అందించి విద్యార్థులను అభినందించారు.

# శివాజీ ఆశయాలు సమాజానికి స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 19 ( వార్త వేదిక సూర్య):
భారతీయ వీరత్వానికి, ఆత్మగౌరవానికి ప్రతీక ఛత్రపతి శివాజీ మహారాజ్ అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శివాజీ జయంతిని పురస్కరించుకుని గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గ





వ్యాప్తంగా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైలార్‌దేవ్‌పల్లి డివిజన్, బృందావన్ కాలనీ వద్ద గల శివాజీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బానిసత్వంలో ఉన్న ప్రజల్లో ఆత్మగౌరవాన్ని నింపి 'మన రాజ్యం' అనే భావనను కలిగించిన మహానేత శివాజీ మహారాజ్ అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన ఆయన, శత్రువుల ఇంటి మహిళలను కూడా తల్లులుగా గౌరవించిన గొప్ప సంస్కారం కలిగిన నాయకుడని అన్నారు. ఎంతటి కష్టమైనా, ఎంత శక్తివంతమైన శత్రువైనా యుక్తి, ధైర్యంతో ఎదుర్కోవచ్చని ఆయన నిరూపించారని తెలిపారు.

శివాజీ మహారాజ్ కేవలం ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితం కాదని, యావత్ భారతదేశానికి గర్వకారణమని పేర్కొంటూ, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని కులమతాలకు అతీతంగా సమాజ అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని
ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్త, ధనుంజయ ప్రేమ్ గౌడ్ , సంతోష్ గౌడ్ , సరికొండ వెంకటేష్, నాగరాజ్, దుర్గ ప్రసాద్, లక్మారెడ్డి, బాల్ రాజ్ యాదవ్, సుధాకర్ గౌడ్ , జైపాల్ , దత్తు, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, ఫిబ్రవరి 19(వార్త వేదిక సూర్య):
ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా వారసిగూడ మరియు పార్సీగుట్ట ప్రాంతంలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సందర్భంగా డాక్టర్ సామల హేమ మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు మరియు ప్రజాస్వామ్య పరిరక్షణలో



చేసిన సేవలు యువతకు మార్గదర్శకమని అన్నారు. ఆయన పాలన ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న ఆదర్శ పాలనగా నిలిచిందని తెలిపారు. సమాజంలో న్యాయం, సమానత్వం మరియు సాంస్కృతిక గౌరవం కోసం శివాజీ మహారాజ్ చేసిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ప్రస్తుత తరానికి శివాజీ మహారాజ్ ఆశయాలను పరిచయం చేసి, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ నాయకులు శైలెందర్,మల్లూరి అనిల్ కుమార్, కృష్ణ ముదిరాజ్, సాగర్,బాబూరావు, లక్ష్మి,లలిత,సుజాత,తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి, స్వాభిమానానికి ప్రతీక శివాజీ మహారాజ్

మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 19 ( వార్త వేదిక సూర్య):
ఛత్రపతి బిరుదాంకితుడు, హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ 19 ఫిబ్రవరి 1630న శివనేరి దుర్గంలో మాత జిజాబాయి, పిత షాహాజీ భోంస్లే దంపతులకు జన్మించారు. దేశభక్తి, పరాక్రమం, స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన ఆయన జయంతి సందర్భంగా గురువారం షేక్‌పేట్ ప్రధాన రహదారి కూడలి శివాజీ చౌక్ వద్ద గల శివాజీ విగ్రహానికి ఘనంగా పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో అందె లక్ష్మణ్ రావు, సిరుమల్లె రాజశేఖర్, చేరిపల్లి యాదగిరి, రాజు కటకం, మైసరి జ్ఞానేశ్వర్, బంగారు బాబు కూసం, సంబూరు పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ సేవలను స్మరించుకున్నారు.



## ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ఆదర్శ ప్రాయం

చండూరు ఫిబ్రవరి 19 వార్త వేదిక సూర్య:
మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని సుందరయ్య కాలనీ యూత్ నాయకులు అన్నారు. శివాజీ మహారాజ్ 396 వ జయంతినిపురస్కరించుకొని గురువారం చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలోశివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ తన పరిపాలనలో లౌకికవాదానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. శివాజీ అనుసరించిన పరిపాలన విధానాలు, వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. ప్రభుత్వం ఫిబ్రవరి 19న చత్రపతి శివాజీ జయంతికి సెలవు ప్రకటించాలని, అలాగే చత్రపతి శివాజీ జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మొగలుల అరాచకాలు, పైశాచికత్వం నుంచి ప్రజలను విముక్తి కల్పించాలనే లక్ష్యంతో హిందూ రాజస్థాపన కోసం పోరాడిన మహాయోధుడు చత్రపతి శివాజీ అని వారు కొనియాడారు.
ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రావుల మల్లయ్య, నాగిళ్ల లక్ష్మణ్,బురుకల రాజు, కట్ట నిశాంత్,బురుకల సైదులు, అయితగోని మహేష్, నారపాక శివ, నరపాక స్వామి, నారపాక సాయి, కొత్తపల్లి అనిల్ పాల్గొన్నారు.

## ఘనంగా బసవలింగేశ్వర స్వామి కళ్యాణం

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 19 ( వార్త వేదిక సూర్య )
మండలంలోని దంతూరు గ్రామంలో బసవ లింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా స్వామి వారి కళ్యాణం కన్నుల పండువగ జరిగింది .



ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ మన్నెం వెంకట్ రెడ్డి , గ్రామ సర్పంచ్ గోరుగంటి సువర్ణ రవీందర్, వైస్ చైర్మన్ పల్లెర్ల పాండు యాదవ్, ప్రధాన కార్యదర్శి గంగ దారి మురళీకృష్ణ, సహాయ కార్యదర్శి బోదాసు చిన్న ఈ దయ్య, సంయుక్త కార్యదర్శి జూపల్లి లింగస్వామి , కోశాధికారి ఎర్ర కొండ ల్, నాయకులు కళ్లెం రాఘవరెడ్డి, పడమటి భూపాల్ రెడ్డి , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన దోతి గూడెం సర్పంచ్


భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 19 (వార్త వేదిక సూర్య )
భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో భూదాన్ పోచంపల్లి మండలం దోతిగూడెం గ్రామ సర్పంచ్ యాట జంగయ్య, గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కండువా కప్పారు . అతనితో పాటు, 2వార్డు మెంబర్ ముద్దం నిర్మల-మల్లయ్య,



గ్రామస్తులు ఎలమోని అంజయ్య ,సొప్పరి సత్తయ్య, యాట నర్సింహ పగిల కృష్ణారెడ్డి గు ర్రం లక్ష్మారెడ్డి తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముద్దం శేఖర్, గుర్రం సత్యపాల్ రెడ్డి. అంతమ్మగూడం ఉపసర్పంచ్ బండ మురళి ,రావుల లింగస్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి. వేడుకలు. భారీ ర్యాలీ...

( యాదాద్రి భువనగిరి బ్యూరో )ఫిబ్రవరి 19 వార్తా వేదిక సూర్య
హిందూ వాహిని యాదాద్రి భువనగిరి జిల్లా, పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క జయంతి పురస్కరించుకొని శోభాయాత్ర స్థానిక హనుమాన్ వాడ నుండి ప్రారంభం అయ్యి భువనగిరి పుర వీధుల్లో తిరుగుతూ నల్లగొండ చౌరస్తా శివాజీ విగ్రహం వరకు శోభాయాత్ర నిర్వహించడం జరిగింది.ఈ యొక్క శోభాయాత్రకు ముఖ్య వక్త గా హిందూ వాహిని తెలంగాణ ప్రాంత కమిటీ సభ్యులు హయత్నగర్ శ్రీనివాస్ ముఖ్య అతిథి గా భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు కడారి శివ యాదవ్, పట్టణ అధ్యక్షులు ఉదరి రాంరాజ్, బెల్లంకొండ చందు, రామగోని భాను, కందారి శ్రీధర్, పంచేదుల్ల భరత్, రావుల మహేష్, ఉడుతల భరత్, పవన్, ప్రణీత్, సాయి గణేష్, మరియు వివిధ క్షేత్ర కార్యకర్తలు మరియు వివిధ పార్టీల నాయకులు, పురప్రముకులు, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బాల్య వివాహ ముక్త భారత్ ప్రచార రథం ప్రారంభోత్సవం

( యాదాద్రి భువనగిరి)ఫిబ్రవరి 19 వార్తా వేదిక సూర్య
స్కోప్ స్వచ్ఛంద సంస్థ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు కట్టుబడి, బాలల హక్కుల పరిరక్షణ దిశగా ఒక కీలక ముందడుగు వేస్తూ "బాల్య వివాహ ముక్త భారత్ ప్రచార రథం" ప్రారంభోత్సవం ఈ రోజు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం సమాజంలో బాల్య వివాహాలపై అవగాహన పెంపొందించడం, బాలికల విద్య మరియు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం, చట్టపరమైన చర్యలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించడం లక్ష్యంగా నిర్వహించబడుతోంది.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యం, విద్య మరియు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను అరికట్టడంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

ప్రచార రథం ద్వారా గ్రామాలు, మండలాలు, పాఠశాలలు, కాలేజీలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. బాల్య వివాహాల నిషేధానికి సంబంధించిన చట్టాల గురించి ప్రజలకు వివరించబడుతుంది. అలాగే, బాల్య వివాహాల సమాచారాన్ని తెలియజేయడానికి ఉపయోగపడే చైల్డ్ హెల్ప్‌లైన్ సేవల గురించి కూడా విస్తృత ప్రచారం చేయబడుతుంది.

ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ, మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ, విద్యాశాఖ, కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ యూనిట్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజంలో బాల్య వివాహాలపై అవగాహన పెంపొందించి, ప్రతి బాలికకు విద్య, ఆరోగ్యం మరియు సురక్షిత బాల్యాన్ని అందించాలనే సంకల్పంతో ఈ ప్రచార యాత్ర కొనసాగనుంది.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు , బాలరక్ష భవన్ కోఆర్డినేటర్ అనంతలక్ష్మి , స్కోప్ కోఆర్డినేటర్ సోమ నరసయ్య ,సిడబ్ల్యు సి మెంబర్ శివరాజ్, చైల్డ్ హెల్ప్ లైన్



కోఆర్డినేటర్ దశరథ, హబ్ కో ఆర్డినేటర్ హర్ష, సీనియర్ సెక్రటరీ సోమేశ్ కుమార్, స్కోప్ సంస్థ ప్రతినిధులు నరసింహారాజు, అశ్విని, వెంకటేష్ , బాల రక్ష పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

ఆత్మకూరు (ఎం), ఫిబ్రవరి 19(వార్త వేదిక సూర్య):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం భారత మాత ముద్దుబిడ్డ, ధైర్యానికి?దేశభక్తికి?ధీరత్వానికి మారుపేరుగా నిలిచిన మహనీయుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్, సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేష్ గౌడ్, బీజేపీ పట్టణ అధ్యక్షులు లోడి వెంకటయ్య గౌడ్, సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి మజ్జిగ నర్సయ్య, సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గుండెగాని ఐలయ్య గౌడ్ అఖిల పక్ష నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి,బొబ్బిలి ఇంద్రారెడ్డి, బండారు సత్యనారాయణ,రంగ సత్యనారాయణ, కోరే లక్ష్మణ్, వార్డు సభ్యులు పైళ్ల ప్రసన్న ప్రశాంత్, రంగ సంధ్యారాణి శ్రీనివాస్,



నోముల రజిత యాదగిరి, బూడిద శేఖర్, ఎలగందుల సైదులు, గట్టు విశాల్, కూరెళ్ల అనిల్ నేతాజీ యువజన మండలి అధ్యక్షులు దొంతరబోయిన మురళి క్రిష్ణ యువజన మండలి సభ్యులు దిగోజు శ్రీనివాస చారి, కోరే అయ్యాలం, రాగటి సత్యనారాయణ, తవిటి వెంకన్న, రంగ పరుష రాములు, కొంగరి పరుషరాములు, మజ్జిగ రాంబాబు,కోరే కుమార్, కోరే అశోక్, మల్గ క్రాంతి, పంజాల వివేకానంద, ఎండీ అహ్మద్, జెట్ట కిరణ్, లోడి మణికంఠ,చేపూరి సోమేశ్వర్ సాయి, ఉగ్గె ప్రమోద్, కొమ్మరాజుల ఉదయ్,మాద మనోజ్,మాద మచ్చగిరి, బండారు సాయి, కోరే ప్రశాంత్, ఎలగందుల మణికుమార్, కోరే దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులకై
# ఈనెల 23న కలెక్టరేట్ ముందు సీపీఎం ధర్నా

యాదాద్రి భువనగిరి ఫిబ్రవరి 19 వార్తా వేదిక సూర్య
కేంద్ర రాష్ట్ర బడ్జెట్ లో సరైన కేటాయింపులు లేక యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధి కుంటుపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే 2026-27 వార్షిక బడ్జెట్ లో నైనా జిల్లా అభివృద్ధికి సరైన కేటాయింపులు ఉండాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నామని జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్ అన్నారు. గురువారం జరిగిన జిల్లా సెక్రటేరియట్ సమావేశం లో మాట్లాడుతూ దశబ్దాలుగా పెండింగ్ లో ఉన్న బస్వాపురం ప్రాజెక్టు కు నిధులు లేక నిరుపయోగంగా ఉంది.పాలమూరు రంగారెడ్డి డిండి ఎత్తిపోతలకు సరిపోను నిధులు లేక పనులు

ముందుకు సాగడం లేదు.

జిల్లా మూసీ పరివాహక ప్రాంతం అనారోగ్యం పాలవుతున్నా ఊకదంపుడు మాటలతో ఊరిస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లా లో ఒక్క ఎస్ టీ పి పెట్టలేదు. ×ఈ బడ్జెట్ లో మూసీ ప్రక్షాళనకు భారీ కేటాయింపులు ఉండాలని డిమాండ్ చేస్తున్నాము.

పేరుకు మాత్రమే జిల్లా ఆసుపత్రి నాణ్యమైన వైద్యంలేక రోగులు అవస్థపడుతున్నారు. రామన్నపేట మోత్కూర్ ఆలేరు వంద పడకలు ఎన్నికల నినాదంగానే మిగిలింది. జిల్లా కేంద్రంలో పీజీ, ఇంజనీరింగ్, ప్రభుత్వ డిగ్రీ, చౌటుప్పల్ లో డిగ్రీ కాలేజీలకు మోక్షం లేదు.

గ్రామీణ అంతర్గత రోడ్లు లింక్ రోడ్లు అధ్వానంగా



మారినవి.

చిట్యాల భువనగిరి రోడ్ వెడల్పు లేక ప్రమాదలకు నిలయంగా మారింది.దళిత వాడలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నవి.

ఆలేరు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు పై ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదు.

జిల్లా మంత్రులు,ఎమ్మెల్యేలు

ఈ బడ్జెట్ లోనైనా జిల్లా అభివృద్ధి కి సరిపోను నిధులు రాబట్టకుంటే ప్రజలు విశ్వసించరని తెలియజేస్తున్నాము.

జిల్లా అభివృద్ధికి బడ్జెట్ లో నిధుల కేటాయింపుకై ఈ ధర్నా నిర్వహిస్తున్నాము. ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు కల్లూరి మల్లేశం దాసరి పాండు పాల్గొన్నారు.

## శివన్నగూడలో హట్టహాసంగా
# ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ

**జై శివాజీ నినాదాలతో గ్రామమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.**

**శివాజీ మహారాజ్ ధైర్యం, త్యాగం, స్వరాజ్య భావనలకు ప్రతీక**

**యువత ఆయన ఆశయాలను ఆచరించాలి అని పిలుపు**

**స్థానిక కళాకారుల అట పాటలు, జానపద నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.**

**అనంతరం 800 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించి సేవా భావాన్ని చాటారు.**



మర్రిగూడ,ఫిబ్రవరి 19 ( వార్త వేదిక సూర్య):
శివన్నగూడ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలు, ఉత్సాహం, ప్రజా భాగ స్వామ్యంతో అత్యంత ఘనంగా నిర్వహించబడింది. గ్రామమంతా పండుగ వాతావరణాన్ని తలపించేలా అలంకరణలు, నినాదాలు, జై శివాజీ నినాదాలతో మార్మోగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాపోలు గిరి మాట్లాడుతూ,"ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యం, త్యాగం, దేశభక్తి, స్వరాజ్య భావనలకు ప్రతీక. ఆయన చూపిన పాలనా విధానం, ప్రజల పట్ల బాధ్యత నేటి తరాలకు ఆదర్శం. గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహం రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది.యువత శివాజీ మహారాజ్ ఆశయాలను తమ జీవితాల్లో ఆచరించాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక కళాకారులు నిర్వహించిన అట పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జానపద గీతాలు, నృత్యాలు, వీరగాథల రూపకల్పనల ద్వారా శివాజీ మహారాజ్ వీరత్వం, పరాక్రమం, ప్రజాపాలన తత్వాన్ని కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.విగ్రహ ఆవిష్కరణ అనంతరం గ్రామస్తులందరికీ స్ఫూర్తినిచ్చే విధంగా సుమారు 800 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుల, మత భేదాలకు అతీతంగా అందరూ కలిసి భోజనం చేయడం గ్రామ ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ముడిగా నర్సింహా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామదాసు శ్రీను, మేతరి యాదయ్య, వెంకటపేట బాలయ్య, ఉప సర్పంచ్ జంగిలి శాంతమ్మ, మల్లయ్య, ముద్దం నరసింహ, జగత్ రెడ్డి డీలర్ ఊరిపక్క మహేందర్ రవీందర్ రెడ్డి లెంకలపల్లి పాపచారీ, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.గ్రామాభివృద్ధితో పాటు చరిత్రను స్మరించుకునే ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.




# హామీ అందరికి - మాఫీ కొందరికా

## చేనేత కార్మికులదరికి తక్షణమే రుణమాఫీ అమలు చెయ్యాలి : గుండు వెంకటనర్సు చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి

**ఆత్మకూరు (ఎం), ఫిబ్రవరి 19 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం చేనేత కార్మికులందరికి రుణమాఫీ ప్రకటించి మున్సిపల్ పరిధిలో మాత్రమే రుణమాఫిచేసి చేతులు దులుపుకోవడం సరికాదని, చేనేత కార్మికులందరికి రుణమాఫీ తక్షణమే అమలు చెయ్యాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులతో కలసి ఆయన ఆత్మకూరు మండల కేంద్రంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.....దాదాపు రెండు సంవత్సరాల క్రితం చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలు మాఫిచేస్తామని ప్రభుత్వం అర్భటంగా ప్రకటించి, చేనేత కార్మికుల్లో ఆశలు కల్పించిందని అన్నారు. అప్పుడు ఇప్పుడు అంటూ కాలయాపన చేస్తుండటంతో, తక్షణమే అమలు చెయ్యాలని, చేనేత కమిషనర్ హైద్రాబాద్ కార్యాలయం ముందు చేనేత కార్మికులు పెద్ద ఎత్తున నిర్వహించిన ధర్నాతో దిగిగివచ్చిన ప్రభుత్వం రుణమాఫికి సంబందించిన 33 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రకటన చేసిందని తెలిపారు. స్థానిక ఎన్నికల షెడ్యూల్ తో జాప్యం జరగడంతో మళ్ళీ కార్మికుల నిరాహార దీక్షల పోరాట ఫలితంగా రుణమాఫి కేవలం మున్సిపాల్టీ పరిధిలోని కార్మికులకు మాత్రమే చేస్తామని ఎన్నికల లబ్దికోసమే ప్రభుత్వం ప్రకటించి చేతులు దులుపుకోవడం సరికాదని, అర్హతకలిగిన ప్రతి చేనేత కార్మికునికి వెంటనే రుణమాఫి అమలు చెయ్యాలని, నేతన్న భరోసా, నేతన్న బీమా నిధులను వెంటనే విడుదల చెయ్యాలని కోరారు. లేనిపక్షంలో చేనేత కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు ముషం సత్యనారాయణ, ముషం శ్రీనివాస్, ముషం స్వామి, ఎలగందుల సిద్దయ్య, కూరపాటి బిక్షపతి, ఎలగందుల అంబాదాస్, గుండు సావిత్రమ్మ, ముషం కవిత తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే సామేల్**

**మోత్కూరు: ఫిబ్రవరి 19 (వార్తా వేదిక సూర్య):** పేదలకు సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. గురువారం నాడు మండలంలోని దత్తప్పగూడెంలో ఇందిరమ్మ నిర్మించుకున్న గనగాని సువర్ణ నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బారాస ప్రభుత్వ హాయంలో రాష్ట్రంలో నిరుపేదలకు ఏ ఒక్క ఇల్లు నిర్మించలేదన్నారు. 2023లో ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపే నియోజక వర్గానికి 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.5 (4,50,000). వేలు నిరుపేద లకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా పేదలకు సన్న బియ్యం, 200 యూనిట్ల వరకు గృహ ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందన్నారు. దత్తప్పగూడెం కాల్వ కత్వ ద్వారా ప్రజలు ఇబ్బందులు పడుతున్నాడని స్థానికులు ఎమ్మెల్యే దృష్టి తీసుకురాగా ఈ కత్వ సమస్యల పరిష్కారానికి ఇరిగేషన్ డి ఈ తో మాట్లాడానని , ఈకత్వ ప్రతిపాధనలు పంపిస్తే నిధులు మంజూరు చేసి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా గృహప్రవేశం చేసిన సువర్ణ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే నూతన వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుండు యాదగిరి, ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మోత్కూరు మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్లు గడ్డం స్వప్న సోమ నర్సయ్య,, పల్లెర్ల వెంకన్న గుప్తా, కౌన్సిలర్లు కురిమిళ్ళ ప్రమీల, గనగాని శైలజ తదితరులు పాల్గొన్నారు.





# పౌష్టికాహారం గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ చైర్మెన్ స్వప్న,సోమ నర్సయ్య.**

**మోత్కూరు: ఫిబ్రవరి 19 (వార్త వేదిక సూర్య):**

అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ఛైర్మెన్ గడ్డం స్వప్న, సోమ నర్సయ్య, వైస్ ఛైర్మెన్ పల్లెర్ల వెంకన్న అన్నారు. గురువారం నాడు స్థానిక మున్సిపల్ కార్యాలయం పరిధిలో ఉన్న అంగన్ వాడీ 1వ, కేంద్రంలో నిర్వహించిన బాలింతలు, గర్భిణీలు,"ఆరోగ్య లక్ష్మి "పథకం పై అవగాహన సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు అనంతరం సిడిపిఓ యామిని మాట్లాడుతూ గర్భిణీలకు మూడు నెలల నుంచే పాలు, గుడ్లు, అందించడంతోపాటు నెలలో ఒక రోజు భోజనం అంగన్వాడి కేంద్రాలలో నిర్వహిస్తుందన్నారు. గర్భిణీలు బాలింతలు, తల్లుల గర్భంలో ఉన్నట్టువంటి బిడ్డకు, బాలింతలలో ఉన్న పిల్లల ఎదుగుదలకు తోడ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని గర్భిణీలు తల్లులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో , అంగన్ వాడి సూపర్వైజర్ జ్యోతి, కౌన్సిలర్లు బీసు శ్రీకాంత్ గౌడ్, కారుపోతుల వెంకన్న గౌడ్, అంగన్ వాడీ టీచర్ సునీత, ఆశ వర్కర్ నవనీత గర్భిణీ స్త్రీలు, బాలింతలు, అంగన్ వాడి పిల్లలు తదితరులు పాల్గొన్నారు. ఆరోగ్య లక్ష్మి నూతన కమిటీ ఎన్నిక. ఆరోగ్యలక్ష్మి పథకాన్ని సమర్ధవంతంగా నిర్వహించేందుకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా 1వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ పర్లేదులే వెంకన్నను నియమించారు. ఆయనతోపాటు మరో 10 మందిని ఎన్నుకున్నట్లు నిర్వాహకులు గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.






# ఘనంగా హిందూ స్వరాజ్య స్పూర్తి చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**

**ఎల్ బి నగర్, ఫిబ్రవరి 19(వార్త వేదిక సూర్య):** ఎల్.బి నగర్ నియోజకవర్గం, మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి వివిధ కూడళ్లలో మహారాజ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి 396వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జడ్జస్ కాలనీ ఫేస్-1, శివాజీ పార్క్ సహారా రోడ్, అపార్ట్మెంట్స్ వద్ద. చత్రపతి శివాజీ మహారాజ్ చౌరస్తా, హయత్ నగర్, బి.యన్ రెడ్డి నగర్, చత్రపతి శివాజీ కాలనీ, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి గారి నివాసం బిల్డింగ్ వద్ద జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ, చత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్ర యువతకు స్ఫూర్తిదాయకమని. హిందూ స్వరాజ్య స్థాపన కోసం ఆయన చేసిన పోరాటాలు, అచంచల ధైర్యం, అపార శౌర్యం, ధర్మ పరిరక్షణలో చూపిన నాయకత్వం భారత చరిత్రలో చిరస్మరణీయమని కొనియాడారు. శివాజీ మహారాజ్ ఆశయాలు సమాజానికి దిశానిర్దేశం చేస్తాయని, ఆయన చూపిన ధర్మ మార్గంలో నడవడం ప్రతి భారతీయుడి కర్తవ్యమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావినూతల శశిధర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ హయత్ నగర్, బి.యన్ రెడ్డి నగర్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కళ్లెం రవీందర్ రెడ్డి మరియు వివిధ కాలనీలో అధ్యక్షులు కళ్ళెం శంకర్ రెడ్డి, యాస శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణ గుప్తా, మాధవరెడ్డి, సాయిలు గౌడ్, హరినాథ్, రవీందర్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, రాజు యాదవ్, కడారి యాదగిరి, రమేష్ మరయు కాలనీల సంక్షేమ సంఘ సభ్యులు, బిజెపి నాయకులు, శివాజీ అభిమానులు, హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.





## మున్సిపల్ చైర్మెన్ దంపతులకు సన్మానం

**మోత్కూరు: ఫిబ్రవరి 19 (వార్తా వేదిక సూర్య )** ఇటీవల మోత్కూరు మున్సిపల్ చైర్మెన్ గా ఎన్నికైన గడ్డం స్వప్న, సోమ నర్సయ్య దంపతులను గురువారం నాడు మాజీ మున్సిపల్ చైర్మెన్ గుర్రం కవిత లక్ష్మి నర్సింహ్మా రెడ్డి దంపతులు శాలువాలతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్మెన్ గుర్రం కవిత మాట్లాడుతూ మోత్కూరు మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాలని సూచించారు. మున్సిపల్ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను వెంటనే పరిగణంలోకి తీసుకొని తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని భరోసా ఇచ్చారు.

## విద్యార్థులకు పండ్ల పంపిణీ

**మోత్కూరు; ఫిబ్రవరి 19 (వార్తా వేదిక సూర్య):**
శివాజీ జయంతి 396 వ జయంతి సందర్భంగా మండలంలోని పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల స్టేషనరీ, పండ్లు పంపిణీ ని ఆ గ్రామ శివాజీ యూత్ ఆధ్వర్యంలో చేసినట్లు యూత్ అధ్యక్షులు గనగాని రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలలో పదవ తరగతిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థికి 5016 ద్వితీయ స్థానం 3016. రూపాయలు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ




కార్యక్రమంలో శివాజీ యూత్ ఉపాధ్యక్షులు రాచకొండ కరుణసాగర్, ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, కోశాధికారి రేగోటి రాకేష్, సభ్యులు దొండ మధు, చల్లా సన్నీ, చెల్లగొల్ల గణేష్, మారుపాక పవన్, రాచకొండ సునీల్, తెల్ల వంశీ, చల్ల నవీన్, మద్రి పరమేష్, సుభాష్ ,నవీన్, మహేష్ ,మనోజ్ , కోటమ్మర్తి మధు ఎల్లంల ఉదయ్, సాయి లతో పాటు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్, ఉపాధ్యాయులు లింగమల్లు మల్లయ్య చిరుమర్తి యాదయ్య, కవిత, తిరుపతి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ వైస్ చైర్మెన్


**మోత్కూరు: ఫిబ్రవరి 19 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ను ఇటీవల మున్సిపల్ వైస్ చైర్మెన్ గా ఎన్నికైన పల్లెర్ల వెంకన్న గుప్తా గురువారం నాడు ఆత్మకూరు (ఎం) లో మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయ



శాలువాతో సన్మానం చేసినట్లు వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, డిసిసి మాజీ అధ్యక్షులు సంజీవరెడ్డి ఉన్నారు.

## 7వ వార్డు కౌన్సిలర్ శైలజ నర్సయ్యలకు ఆత్మీయ సన్మానం

**మోత్కూరు; ఫిబ్రవరి 19 ( వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ పరిధిలో 7వ, వార్డు కౌన్సిలర్ గెలిచిన గనగాని శైలజ , నర్సయ్య లను శ్రీ వెంకటేశ్వర కాలనీ వాసులు గురువారం నాడు శాలువాలతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ కాలనీవాసులు చోల్లేటి నరేష్, ముప్ప వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





బహుజనుల కోసం నిరంతరం ఉద్యమించిన చత్రపతి శివాజీ

## ఆశయాలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

**మోత్కూరు: ఫిబ్రవరి 19 (వార్తా వేదిక సూర్య):**
బడుగు బలహీన వర్గాల కోసం నిరంతర కృషి చేసిన చత్రపతి శివాజీ ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ట నిర్వాహకులు కోబటి మత్స్య గిరి కోరారు. గురువారం నాడు చత్రపతి శివాజీ 396వ జయంతి సందర్భంగా మోత్కూరు లో వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి అంబేద్కర్ చౌరస్తా, పాత బస్టాండ్, శ్రీకాంతాచారి చౌరస్తా మీదుగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ట నిర్వాహకులు, అభిమానాలు బిళ్లపాటి గోవర్ధన్ రెడ్డి,బయ్యని రాజు, గౌరు శ్రీనివాస్ గుప్తా, ఎడ్ల నరేష్, మనోహర్, పురుగుల రమేష్, జంగ నర్సయ్య , కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి,గూదె మధుసూదన్ యాదవ్ , పోచం సోమయ్య, ఎడ్ల రాము, మొరిగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఆరెగూడెంలో....... మున్సిపల్ పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా గురువారం నాడు ఆయన విగ్రహానికి స్థానికులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలి

**మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్**

**మోత్కూరు: ఫిబ్రవరి 19 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఆరెగూడెం రోడ్డు ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో గతంలో కురిసిన వర్షాల వరదలకు బి.టీ రోడ్డుగా ఉన్న కోతకు గురైంది బి.టీ 4 ఫీట్ల లోతుతో 30 ఫీట్ల కోతకు గురి కావడంతో వాహనదారులు, పాఠశాలలో ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆమె దృష్టికి



తీసుక పోవడంతో ఆమె గురువారం నాడు కోతకు రోడ్డును మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాల వరదలకు కోతకు గురైన ఈ రోడ్డును మరమ్మతులు వెంటనే తాత్కాలిక పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతి వేడుకలు

**బిఆర్ఎస్ నాయకులు తోట మహేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి**

**ఎల్ బి నగర్, ఫిబ్రవరి, 19 (వార్త వేదిక సూర్య):**
ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా చైతన్యపురి డివిజన్ పరిధిలోని ఫణిగిరి కాలనీలో బిఆర్ఎస్ నాయకులు తోట మహేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, శివ ప్రకాష్, అజయ్ ఆధ్వర్యంలో గురువారం చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి 396వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, శివాజీ మహారాజు ఒక్క మహాయోధుడు మాత్రమే కాదు ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకొని పరిపాలించిన గొప్ప నాయకుడిని అన్నారు. ధైర్యం దేశభక్తి ధర్మ పరిరక్షణలో ఆయన చూపిన సంకల్ప బలం నేటి తరానికి గొప్ప స్ఫూర్తి అని తెలిపారు. యువత శివాజీ



మహారాజ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో న్యాయం,నిజాయితీ, సేవ భావంతో ముందుకు సాగాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ నల్లగొండ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**నల్లగొండ, ఫిబ్రవరి 19 (వార్తా వేదిక సూర్య):**
చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గడ్డం వారి ఎడవెల్లి గ్రామంలో అమ్మ ఫౌండేషన్ నల్లగొండ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది 50



మంది పైగా రక్తదానం చేయడం జరిగింది యువకులు దీనికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పర్సనబోయిన వెంకటేశం ముదిరాజ్ అలాగే అమ్మ ఫౌండేషన్ నల్లగొండ ఫౌండర్ ఆఫ్ చైర్మన్ చింతకాయల రేఖ గ్రామ పెద్దలు మరియు గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# న్యాయవాది నరేష్, అతని కుటుంబ సభ్యులపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

**తక్షణమే న్యాయవాద రక్షణ చట్టం బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి.**

**కట్టా అనంతరెడ్డి,మంద నాగేష్ బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు**



**నల్లగొండ , ఫిబ్రవరి 19 (వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా కేంద్రంలో బుధవారం రాత్రి చోటుచేసుకున్న అత్యంత దారుణ ఘటన న్యాయ వృత్తి గౌరవాన్ని, న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని తీవ్రంగా కలిసి వేసిందని నల్లగొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కట్టా అనంతరెడ్డి, మంద నగేష్ అన్నారు.
న్యాయవాది జి.నరేష్ నివాసంపై కొంతమంది దుండగులు దాడి చేసి ఆయన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా హత్యాయత్నానికి కూడా వెనుకాడకపోవడం అమానుషమైన చర్య అన్నారు. నరేష్ గారి భార్యపై, చిన్న కూతురిపై విచక్షణారహితంగా దాడి చేయడం మనసును కలచివేసే ఘటన అన్నారు.ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదని న్యాయవృత్తి పట్ల ఉన్న ద్వేష భావనకు, న్యాయ పరిరక్షణ వ్యవస్థపై ఉన్న సవాల్‌కు స్పష్టమైన నిదర్శనం అన్నారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నిన్న రాత్రి నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50 మంది న్యాయవాదులు వెళ్లి ఎస్ఐ కి ఫిర్యాదు చేశారు. దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గురువారం నల్లగొండ జిల్లా బార్ అసోసియేషన్ పిలుపు మేరకు న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి, జిల్లా కోర్టు సముదాయం నుండి క్లాక్ టవర్ సెంటర్ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. న్యాయవాదుల ఐక్యత, ఆవేదన, ఆగ్రహం నిరసన ద్వారా వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, కార్యదర్శి మంద నగేష్ మాట్లాడుతూ.. గత ఐదారు సంవత్సరాలుగా న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని నిరంతరం పోరాటం చేస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నాయని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నిత్యం ఎక్కడో ఒకచోట న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయి. ఇది ప్రజాస్వామ్యానికి, న్యాయపాలనకు ముప్పు అన్నారు. ఇటీవల చేవెళ్లలో మహిళా న్యాయవాదిని హత్య చేయడం, హైదరాబాద్‌లో మరో న్యాయవాదిపై హత్య ఘటన, ఇప్పుడు నల్లగొండలో జరిగిన దాడి ఇవన్నీ కలిసి న్యాయవాదుల భద్రతను ప్రశ్నార్థకం చేస్తున్నాయన్నారు.న్యాయవాదులపై దాడి అంటే న్యాయవ్యవస్థపై దాడి చేసినట్టే. న్యాయవాదులు భయాందోళనల మధ్య వృత్తి నిర్వహించాల్సి వస్తే, సామాన్య ప్రజలకు న్యాయం ఎలా అందుతుందన్నారు.కాబట్టి, తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల హక్కుల రక్షణకు సంబంధించిన చట్టంపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ఉభయసభలలో "న్యాయవాదుల రక్షణ చట్టం" బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల భద్రత, గౌరవం కాపాడకపోతే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. న్యాయవాదుల ఐక్య పోరాటం ఆగదని న్యాయం కోసం, న్యాయవాదుల రక్షణ కోసం మా ఉద్యమం కొనసాగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు జి వెంకటేశ్వర్లు, ఎస్ ఆర్ ఠాగూర్, జె.భాస్కర్ రెడ్డి ఎం నాగిరెడ్డి, టి.కిషోర్ కుమార్, పి.శేఖర్, జనిగల రాములు, జి . ఎన్.ఎస్ ప్రసాద్, అన్నపూసల ఐలయ్య,బి అశోక్ కుమార్, మేక యాదగిరి రెడ్డి, ఎం.ప్రమీల,ఎన్.భాగ్యమ్మ,టి వరుణ శ్రీ,ఎ.వెంకట్ రెడ్డి, కొండ శ్రీనివాస్, బి మధు, ముక్కెర శ్రీనివాస్, కామేష్, ఎంవి రమేష్, సల్లా నరేష్ బి.సైదులు, బి.స్వామినాథ్,కొలగాని నిఖిల్ యాదవ్, ఆవుల ప్రేమ్ సుందర్,పందుల సైదులు, సయ్యద్ అఫ్రోజ్,జోగు నగేష్ , కుర్ర యాదగిరి,కే శంకరయ్య, అర్జున్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల్లో పెండింగ్‌లో ఉన్న మేస్ కాస్మోటిక్ బకాయిలు విడుదల చేయాలి

**ఎస్ ఎఫ్ ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి టి. సాగర్**




**నల్లగొండ, ఫిబ్రవరి 19 (వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ లో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు రెండో రోజు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎఫ్ ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి టి సాగర్ పాల్గొని మాట్లాడుతూ.. దేశం లో విద్యా వ్యవస్థ ను ప్రవైట్ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పటం కోసం ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లో పెండింగ్ నిధులు మంజూరు చేయటం లేదు అని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వ విద్యా ను నిర్లక్ష్యం చేస్తూ, ప్రవైట్ కార్పొరేట్ విద్యాసంస్థలకి అనుమతులు ఇస్తుంది అని అన్నారు. సుమారు 8 లక్షల మంది విద్యార్థులు సంక్షేమ వసతి గృహాల్లో చదువుకుంటున్నారు. వారికి గత 6 నెలల నుండి మెస్, కాస్మోటిక్ బిల్లులు మంజూరు చేయక విద్యార్థులు అర్ధ ఆకలితో విద్యను అభ్యసిస్తున్నారు అని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కి వినోదానికి లక్షల రూపాయలు పెట్టీ గేమ్స్ నిర్వహిస్తారు. కానీ పేద విద్యార్థుల కు పౌష్టిక ఆహారం అందించలేక పోతున్నారని అన్నారు. అద్దె భవనాల లో నడుస్తున్న గురుకులాల కి స్వంత భవనాలు నిర్మించలేదు. అరకొర వసతులతో విద్యార్థులు విద్యని అభ్యసిస్తున్నారు అని అన్నారు. తెలంగాణ పాలసీ విద్యా అని తీసుకువస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ పేరు తో రాష్ట్రంలో ఎన్ ఈ పి 2020 అమలుచేసే కుట్ర చేస్తుంది అని వారు అన్నారు. ఎన్ ఈ పి అమలు జరిగింది. రాష్ట్ర లో విద్యార్థుల అడ్మిషన్ 40 శాతం తగ్గింది కనీస మౌలిక వసతులు 90 విద్యా సంస్థల్లో లేవు ఇప్పటి కి చాలా హై స్కూల్ లు మూతపడుతుంటే అదే దారిలో రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఎన్ ఈ పి తెలంగాణ విద్యా పాలసీ పేరుతో పేద విద్యార్థులకు విద్య దూరం చేసే కుట్ర చేస్తుంది అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ యూనివర్సిటీ లో విద్యార్థుల సంఘం ఎన్నికలు నిర్వహిస్తాం అని చెప్పి ఉస్మానియ యూనివర్సిటీ సందర్శించి 1000 కోట్లు ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థి సంఘాల ఎన్నికల గురించి నోట మాట రాలేదు. 1000 కోట్లు ప్రకటించిన యూనివర్సిటీ లో సంక్షేమ వసతి గృహాల్లో పౌష్టికరమైన ఆహారం అందటం లేదని విద్యార్థులు రోడ్ ఎక్కారు. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు వి సి ఆఫీస్ ముందు ఆందోళన వ్యక్తం చేయటం జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు భోజనం సరిగా ఉండటం లేదు అని రోజు రోజు రోడ్డు ఎక్కి పోరాడే విద్యార్థుల సంఖ్య పెరిగింది. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం విద్యాశాఖ కి మంత్రి ని ఏర్పాటు చేయటం లేదు. విద్యార్థుల సమస్యలు గాలికి ఒదిలి ఎన్నికలు నిర్వహించటం లో బిజీ గా ఉన్నారు. రాష్ట్ర ఇంటర్ విద్యార్థుల పరీక్షలు సమీపిస్తు ఉంటే పూర్తి స్థాయిలో విద్యార్థులకు హాల్ టికెట్స్ రాక విద్యార్థులు కళాశాల యాజమాన్యం సంబంధిత రాష్ట్ర కార్యాలయం ముట్టడి చేస్తే ముఖ్య మంత్రి మాత్రం నోరు మెదపడటం లేదు. తనకు సంబధించిన విషయం కానట్లు వ్యవహరిస్తున్నారు అని అన్నారు. వెంటనే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రజినీ కాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖమ్మంపాటి శంకర్, దామెర కిరణ్, రాష్ట్ర కమిటీ సభ్యులు గువేరా, రమ్య, నరేష్, కుర్ర సైదా నాయక్ అరవింద్, కావ్య స్పందన,కోరే రమేష్ బుడిగ వేంకటేష్, ముస్కు రవిందర్,మారుపాక కిరణ్, రియాజ్ ,జగన్ నాయక్, జగదీష్, క్రిప తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి శుభాకాంక్షలు

**దేవరకొండ ఫిబ్రవరి 19(వార్త వేదిక సూర్య):**
చత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతి స్థానిక దేవరకొండ అంజయ్య కాలనీ చౌరస్తాలో ఉన్న చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి ప్రజా సంఘాలు అంబేద్కర్ యువజన సంఘం ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజాసంఘాల జేఏసీ కన్వీనర్ కంబాలపల్లి వెంకటయ్య అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు ఎంఆర్పిఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పోతెం సహదేవుడు గార్లు మాట్లాడుతూ తన మతాన్ని కాపాడుకుంటూ పరమత సహనంతో రాజ్యాన్ని పాలించిన లౌకిక పాలకుడు ధీశాలి రాజా నీతిజ్ఞుడు పటిష్ట మరాఠా సామ్రాజ్య స్థాపకుడు దేశభక్తికి మారుపేరు ధీరత్వానికి నిలువెత్తు నిదర్శనం సహసానికి స్వభిమానానికి నిలువెత్తు రూపం చత్రపతి శివాజీ మహారాజు



గారు పాటించిన ధర్మ నీరతి సర్వమత సమ భావన నేటికి ఆచరణీయం వారు చూపిన బాట తరతరాలకు స్ఫూర్తిదాయకం కోట్లాది భారతీయులకు శౌర్యం పరాక్రమం నాయకత్వానికి నిత్య స్ఫూర్తిగా నిలిచిన మహా యోధుడు భారతదేశ మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడుగా పేరుగాంచిన భారత ముద్దుబిడ్డ స్త్రీ ని గౌరవించిన బహుజన చక్రవర్తి ధర్మ పాలనకు ప్రతిరూపంగా నిలిచిన చత్రపతి మహారాజ్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు వెంకట్ వికలాంగుల సంఘం నాయకులు వీరయ్య ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు పొట్ట ప్రభు ఎంఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ కొండ్రపల్లి పెద్ద నగేష్ ఎమ్మార్పీఎస్ చందంపేట మండల అధ్యక్షులు కొండ్రపల్లి నగేష్ సలాం మద్దిమడుగు నవీన్ కృష్ణ ఎర్ర వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


# కొర్ర తండాలో సంఘ బంధం భవనానికి శంకుస్థాపన

**దేవరకొండ,ఫిబ్రవరి 19,( వార్త వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొర్ర తండ గ్రామపంచాయతీలో సంఘ బంధం (వీవో) భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక సంప్రదాయాల ప్రకారం భవన స్థలంలో ముగ్గు వేసి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమం దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ బుజ్జి లక్ష్మణ్ నాయక్ మరియు ఉపసర్పంచ్ కొర్ర నాగరాజు నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమం లో ఏపీఎం యాదయ్య మాట్లాడుతూ సంఘ బంధం భవనం నిర్మాణంతో మహిళా సంఘాల కార్యకలాపాలకు సౌకర్యం కలుగుతుందని, గ్రామాభివృద్ధికి ఇది దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొర్ర లచ్చిరాం నాయక్, పి.ఆర్.ఏ.ఈ. ఇందిరాలాల్, సి.సి. వెంకటేశ్వర్లు, పంచాయతీ



కార్యదర్శి విజయ్ కుమార్, సంఘ బంధం అధ్యక్షురాలు రాణి, వార్డు సభ్యులు కొర్ర నీలా కిషన్ నాయక్, కొర్ర భీమా నాయక్, కొర్ర రాణీ దేనా నాయక్,కేతావత్ పద్మ వశ్య నాయక్,గ్రామ పెద్దలు కొర్ర కోమ్య నాయక్, బాధ్య నాయక్, నాను నాయక్,బాలు నాయక్ గ్రామపంచాయతీ సిబ్బంది, మహిళలు, యువత తదితరులుపాల్గొన్నారు.

volume : 01, Issue : 265 వార్తా వేదిక సూర్య శుక్రవారం 20, ఫిబ్రవరి 2026



# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో సబ్బండవర్గాలు ఆందోళన బాట పట్టాయి**

**-స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ..**

**-నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది**

**-పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా**

**-నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ ఫిబ్రవరి 19(వార్త వేదిక సూర్య): ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం అంగడిపేట గేట్ వద్ద పార్టీ కార్యాలయంలో పీఏ పల్లి మండలం మేదారం గ్రామానికి చెందిన 10కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో చేరారు.

పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ 2సంవత్సరాల పాలనలో సబ్బండవర్గాలు ఆందోళన బాట పట్టాయి అని ఆయన అన్నారు.స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ అని అన్నారు.






నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది అని తెలిపారు.ప్రజాపాలన అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టిన హస్తం పార్టీ నేతలు తెలంగాణలో సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేశారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడో అటకెక్కించిన ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకూ తిలోదకాలిచ్చారు అని అన్నారు.నమ్మించి నట్టేట ముంచిన సర్కారుపై ప్రజల్లో అడుగడుగునా ఆగ్రహావేశాలు పెల్లుబికాయి అని తెలిపారు.పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని అన్నారు.స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి అని పిలుపునిచ్చారు.రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చింది అని ఆయన అన్నారు బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్లు ఎక్కారంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని తెలిపారు.కేసీఆర్ గారు బతుకమ్మ పండుగ వేల చీరెలు ఇచ్చిండు.

కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండు, చెరువుల్లో చేపలు వేసిండు. గొర్రెలు ఇచ్చిండు
కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయి అని అన్నారు. నేడు 10వేలు, రేపయితే 15వేల రైతు భరోసా అన్నరు. బోనస్ 500 ఇస్తడు అన్నడు ఎగ్గొట్టిండు అని అన్నారు. వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తా అని మాట తప్పిండు ఇచ్చే రెండు వేల పింఛన్ కూడా రెండు నెలలు ఎగ్గొట్టిండు అని గుర్తు చేశారు.పింఛన్లు దగా రైతులకు బోనస్ దగా,రుణమాఫీ దగా,తులం బంగారం దగా, విద్యార్థులకు జాబ్స్ దగా,మహిళలకు 2500 దగా, అన్నీ దగా ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు, చీటింగ్ మ్యాన్ అన్ని పంటలకు బోనస్ అని మోసం చేసిండు అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ గ్రామాన చర్చలు పెట్టాలి. ప్రజలు, రైతులు, యువత అందరికీ అర్థమయ్యేలా వివరించాలి అని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్లుగూరి వల్లపు రెడ్డి, మాధవ రావు, మేదారం సర్పంచ్ గొంగడాల వెంకటయ్య, తోటకూరి పరమేష్, బొడ్డుపల్లి మహేందర్,వంగాల కృష్ణా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## ఏం హెచ్ డి మాదిగ హక్కుల దండోరా నల్లగొండ జిల్లా ఇంచార్జ్‌గా ముదిగొండ ఎల్లేష్ మాదిగ

దేవరకొండ ఫిబ్రవరి 19(వార్త వేదిక సూర్య): హైదరాబాద్ డీడీ కాలనీ, ఎం హెచ్ డి మాదిగ హక్కుల ఎనీ హెచ్ డి దండోరా కార్యాలయంలో ఎన్ హెచ్ డి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొంగరీ శంకర్ మాదిగ గారి అద్వర్యలో ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షులు ముదిగొండ ఎల్లేష్ మాదిగ ఎం హెచ్ డి మాదిగ హక్కుల దండోరా సంఘంలో జాయిన్ కావడం జరిగింది,రాష్ట్ర అధ్యక్షులు కొంగరీ శంకర్ మాదిగ వారికి కండువా కప్పి స్వాగతించారు, అనంతరం ముదిగొండ ఎల్లేష్ మాదిగ ను నల్లగొండ జిల్లా ఇంచార్జ్ గా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు, నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కొంగరీ శంకర్ మాదిగ గారికి హృదయపూర్వక అభినందనలు తెలిపినారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని దగ్గరుండి ఆసుపత్రికి పంపించిన కలెక్టర్

నల్లగొండ , ఫిబ్రవరి 19 (వార్తా వేదిక సూర్య): రోడ్డు ప్రమాదంలో గాయపడి రక్తపు మడుగులో ఉన్న యువకుడిని చూసి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తన ఉదారతను చాటుకున్నారు. గురువారం కొండమల్లేపల్లిలో రైతుల



సమావేశం ముగించుకుని నల్గొండ వెళ్తుండగా, ధర్వేశిపురం వద్ద ప్రమాదాన్ని గమనించారు. వెంటనే వాహనం దిగి, క్షతగాత్రుడు పరశురామ్‌ను పరామర్శించి అంబులెన్స్‌కు సమాచారం అందించారు. దగ్గరుండి బాధితుడిని ఆసుపత్రికి పంపడమే కాక, ట్రాఫిక్‌ను క్లియర్ చేయించారు.

## సదాశివ పర్టిలేజర్స్ షాప్‌ను ప్రారంభించిన రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఫిబ్రవరి 19(వార్త వేదిక సూర్య): గుడిపల్లి మండలం జి. భీమనపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సదాశివ పర్టిలేజర్స్ షాప్ ను బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలని ఆయన కోరారు. ఈ వెంట బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్లుగూరి వల్లపు రెడ్డి, మాధవ రావు, తోటకూరి పరమేశ్,ఎర్ర యాదగిరి, గోలి గిరి, కృష్ణా రెడ్డి, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ర్యాలీ

గట్టుప్పల.ఫిబ్రవర.19. (వార్త వేదిక సూర్య): ఛత్రపతి శివాజీ ఆశయాల సాధనే లక్ష్యం గా ప్రతి ఒక్కరు నడవాలని సర్పంచ్ నామని జగన్నాధం అన్నారు

గట్టుప్పల మండల కేంద్రం లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.దోర్నాల భరద్వాజ్ నేత ఆధ్వర్యంలో డిజె పాటలతో ర్యాలీ చేపట్టారు. వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ నిజమైన హిందూ నాయకుడని హిందూ ధర్మ రక్షణ కోసం స్వరాజ్య స్థాపన కోసం జీవితాన్ని అంకితం చేశారన్నారు. దేశ ప్రజాలు శివాజీ సేవలను స్మరించుకుంటు వారి ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నామని జగన్నాధం, పున్న కిషోర్,దోర్నాల భరద్వాజ్ నేత, కర్నాటి. వెంకటేశం ,చిలువేరు దుర్గయ్య, పెదగని నరేందర్, లాడే యదయ్య, నారని జగన్ , పున్న కిషోర్,భవాండ్ల శ్రీనివాస్,కొంగరి నరహరి, పున్న శివ,బిమాగాని మల్లేషం, చిలుకురి అంజాయ్య,చిలువేరు శ్రీకాంత్,ఎంగిలి ప్రవీణ్,



గంజి గణేష్,గుర్రం ప్రవీణ్, పెదగని మనోజ్,కమ్మం రాజశేఖర్,రాకేష్,బిమాగాని ఆంజనేయులు,కర్నాటి ప్రవీణ్, మొద్దు నవీన్ ,కమ్మం రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

ఎల్ బి నగర్, ఫిబ్రవరి 19(వార్త వేదిక సూర్య): ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా యువకులతో భారీ ర్యాలీతో మాన్సూరాబాద్ డివిజన్ జడ్జెస్ కాలనీలో ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును



ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. హిందూ స్వరాజ్య స్థాపకుడు, ధైర్యసాహసాల ప్రతీక, ప్రజాహిత పరిపాలనకు ఆదర్శప్రాయుడైన మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ గారికి తన వినమ్ర



నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఆయన దేశభక్తి, పరాక్రమం, ధర్మనిరతమైన పాలన నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి భారతీయుడు ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతి సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, జగదీష్ యాదవ్, జక్కిడి రఘువీర్ రెడ్డి పలువురు సీనియర్ నాయకులు, కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కూన ఎల్లమ్మ మృతి బాధాకరం

**- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి**

దేవరకొండ ఫిబ్రవరి 19( వార్త వేదిక సూర్య): చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామం సమైక్య నగర్ కాలనీకి చెందిన కూన ఎల్లమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం గొల్లపల్లి సమైక్య నగర్ కాలనీ వద్ద ఎల్లమ్మ మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట జక్కుల బాస్కర్,అనంతుల పెద్ద మల్లేష్, నక్కనగోని నాగరాజు,కూన మహేందర్,కూన వెంకటయ్య,కూన జంగయ్య,కూన రాములు,కూన వెంకటయ్య, జక్కుల సత్తయ్య, కూన యాదయ్య,శివర్ల రామకృష్ణ, నక్కనగోని లక్ష్మణ్ తదితరులున్నారు.

## నాంపల్లిలో మిన్నంటిన శివాజీ జయంతి సంబరాలు

నాంపల్లి, ఫిబ్రవరి 19 (వార్తా వేదిక): నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో మండలవ్యాప్తంగా యువత, వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.స్థానిక అంగడి బజార్‌లోని



వేణుగోపాల స్వామి ఆలయం వద్ద నాంపల్లి సర్పంచ్ నక్క చంద్రశేఖర్ జెండా ఊపి వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ చూపిన ధైర్యసాహసాలు, దేశభక్తి నేటి యువతకు ఆదర్శమని కొనియాడారు.వేణుగోపాల స్వామి ఆలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. డీజే పాటలు, శివాజీ కీర్తనలు, యువత నినాదాలతో నాంపల్లి పురవీధులన్నీ కేసరిమయమయ్యాయి. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, హిందూ సంఘాల ప్రతినిధులు, యువకులు పాల్గొని శివాజీ ఫోటోకి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## పండగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీర రమేష్

దేవరకొండ, ఫిబ్రవరి 19(వార్త వేదిక సూర్య): కొండమల్లేపల్లి పట్టణం మరియు మండల పరిధిలో నిర్వహించేటటువంటి చత్రపతి శివాజీ జయంతి వేడుకలను రంజాన్ పండుగ సందర్భంగా నిర్వహించే నమాజ్ వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీర రమేష్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన సమావేశంలో హిందూ ముస్లిం మత పెద్దలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ హిందూ ముస్లింలు ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలని అన్నారు. బయట వ్యక్తుల మాటలు వినకుండా వివేకంతో ఆలోచించాలని అందరూ సోదర భావంతో మెలగాలని సూచించారు.ప్రస్తుతం కొంతమంది యువత పెడదారిన నడుస్తున్నారని వారిని తల్లిదండ్రులే చెక్క దిద్దాలని సూచించారు.. పిల్లలను చిన్న వయసులోనే సన్మార్గంలో నడిచేలా



తల్లిదండ్రులు చూడాలని అన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరాదని సూచించారు. ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలుగుతూ భావి తరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను తెలిసేలా చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో కేసాని లింగారెడ్డి, కొడిదాల వెంకటయ్య, బొడిగ సాంబశివ గౌడ్, ఊట్కూరు వేమన్ రెడ్డి, మౌలానా, ఏరుకొండ రాము,వింజమూరు చంద్రమౌళి, రమావత్ దసురు నాయక్, ఎలిమినేటి సాయి, లచ్చిరాం నాయక్, కూన భానుచందర్, నూతన గంటి జగన్, అందుగుల వెంకటయ్య, కబీర్,నీల విజయ్, కాశయ్య, అభీబ్, రాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.





# నా ఎక్స్ బాయ్‌ఫ్రెండ్ భయపడ్డాడు

'సీతారామం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్. ఆ ఒక్క సినిమాతో టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ల సరసన నిలిచింది. ఆ తర్వాత హాయ్ నాన్నతో తెలుగు ఆడియన్స్‌కి మరింత దగ్గరైంది. ప్రస్తుతం తెలుగులో డెకాయిట్‌తో పాటు బాలీవుడ్‌లోనూ పలు సినిమాల్లో నటిస్తూ బిజీగా మారిపోయింది. తాజాగా ఈ బ్యూటీ..తన బ్రేకప్ స్టోరీని వివరిస్తూ.. కెరీర్ ప్రారంభం లో జరిగిన ఓ సంఘటనను గుర్తు చేసుకుంది. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ కలిసి సూపర్ 30 సినిమా షూటింగ్‌లో పాల్గొనే సమయంలో తన బాయ్‌ఫ్రెండ్ అభద్రతా భావానికి గురయ్యాడని మృణాల్ వెల్లడించింది. అగ్రహీరోలతో నటించే అవకాశం రావడంతో.. ఎక్కడ తనని వదిలేస్తానేమో అనే భయంతో జిమ్‌కి వెళ్లి కండలు కూడా పెంచాడని, కానీ ఎంతో నిజాయితీగా ఉన్న ఆ బంధం నిలవలేదని మృణాల్ తెలిపింది. 'కెరీర్ ప్రారంభంలో నేను షూటింగ్‌కి వెళ్లిన ప్రతిసారి నా బాయ్‌ఫ్రెండ్ ఆందోళనకు గురయ్యేవాడు. స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశం వచ్చిన ప్రతిసారి తనను ఎక్కడ విడిచిపెడతానోనని.. తనని తాను నిరూపించుకునేందుకు ప్రయత్నించేవాడు. జిమ్‌కి వెళ్లి కండలు పెంచేవాడు. ఆ సమయం లో దాదాపు 15 కిలోలు తగ్గాడు. కానీ కొన్ని రోజులకు మళ్లీ బరువు అయ్యాడు. అతని వింత ప్రవర్తన చూసి ఆశ్చర్యపో యేదాన్ని. ఎందుకిలా చేస్తున్నావు అని అడిగితే.. 'నీ చుట్టూ ఉండే హీరోలతో నేను కూడా పోటీ పడాలనుకున్నా. వాళ్లలాగా నేను కూడా అందంగా మారాలనుకున్నా. కానీ నావల్ల కాలేదు. అందుకే జిమ్ మనేశా' అని చెప్పాడు. అందం, ఫిట్‌నెస్ విషయంలో ఇతరులతో పోల్చుకోవడం ఎంతటి మానసిక ఒత్తిడికి దారి తీస్తుందో ఆయనను చూస్తే అర్థమైంది. నేను ఎప్పుడూ అతడిని బరువు తగ్గమని లేదా మారమని అడగలేదు. నేను ఎంతో నిజాయితీగా ఉన్నా.. ఆ బంధం నిలవలేకపోయింది' అని మృణాల్ చెప్పుకొచ్చింది. కాగా, తాను సినిమాల్లో నటించడం ఇష్టంలేకనే బాయ్‌ఫ్రెండ్ బ్రేకప్ చెప్పాడని గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మృణాల్ చెప్పింది.

# 'మిరాకిల్' చేసేందుకు సిద్ధమైన హెబ్బా పటేల్



సైదా ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై రమేష్ ఎగ్గిడి, శ్రీకాంత్ మొగదాసు, చందర్ గౌడ్ సంయుక్తంగా నిర్మిస్తున్న బెట్ అండ్ బెట్ యాక్షన్ ఎంటర్టైనర్ 'మిరాకిల్'. ప్రభాస్ నిమ్మల దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా రూపొందుతున్న ఈ చిత్రంలో హాట్ బ్యూటీ హెబ్బా పటేల్ హీరోయిన్‌గా నటించనుంది. తాజాగా, మూవీ మేకర్స్ ఆమెను స్వాగతిస్తూ.. ఓ ప్రకటన విడుదల చేశారు. రణధీర్ భీసు హీరోగా నటిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకోగా.. ఫిబ్రవరి 24 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరగనున్న మూడో షెడ్యూల్‌లో హెబ్బా జాయిన్ కాబోతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ సందర్భంగా.. నిర్మాతలు మాట్లాడుతూ.. సత్యా గ్యాంగ్, ఫైటర్ శివ చిత్రాలతో దర్శకుడిగా తన సత్తా చాటుకున్న ప్రభాస్ నిమ్మల తన మూడో చిత్రంతో 'మిరాకిల్' చేయబోతున్నారు. హెబ్బా పటేల్ గ్లామర్, సీనియర్ హీరోలు శ్రీరామ్, సురేష్ పోషిస్తున్న కీలక పాత్రలు, 'మిరాకిల్' చిత్రానికి ముఖ్య ఆకర్షణలు కానున్నాయి" అని అన్నారు.



# ఒక్కరికే లిప్ లాక్

టాలీవుడ్ ఇండస్ట్రీలో అద్భుతమైన గుర్తింపును అత్యంత తక్కువ సమయంలో సంపాదించుకున్న వారిలో మిల్కీ బ్యూటీ తమన్నా ఒకరు. ఈ నటి శ్రీ అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యి, ఆ తర్వాత హ్యాపీ డేస్ తో బ్లాక్ బాస్టర్ను అందుకొని మంచి గుర్తింపును సంపాదించుకుంది. ఆ తర్వాత వరుస అవకాశాలను దక్కించుకున్న ఈ బ్యూటీ చాలా తక్కువ కాలంలోనే టాలీవుడ్లో స్టార్ హీరోయిన్ స్థాయికి చేరుకుంది. ఆ తర్వాత ఈ సీనియర్ హీరోయిన్ అనేక ఇతర భాషల సినిమాల్లో కూడా నటించి ఇండియా వ్యాప్తంగా గుర్తింపును సంపాదించుకుంది. ఇప్పటివరకు తమన్నా ఎన్నో తెలుగు సినిమాల్లో నటించింది, ఎంతోమంది స్టార్ హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకుంది. కానీ ఇప్పటివరకు ఎవరికీ కూడా ఈమె లిప్ లాక్ ఇవ్వలేదు. కొంతకాలం క్రితం ఈమె సమంత హోస్ట్ చేసిన ఓ షోకి గెస్ట్ గా వచ్చింది. అందులో ఈమె కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలను తెలియజేసింది. తాజాగా తమన్నా మాట్లాడుతూ... "నేను తెలుగు హీరోల్లో లిప్ లాక్ సన్నివేశం చేయాల్సి వస్తే ఒకే ఒక్క హీరోతో చేస్తాను, ఆయన మరెవరో కాదు విజయ్ దేవరకొండ" అని సమాధానం ఇచ్చింది. ఇప్పటివరకు మిల్కీ బ్యూటీ తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఉన్న అనేకమంది స్టార్, మీడియం, చిన్న హీరోలతో నటించింది, కానీ విజయ్ దేవరకొండతో మాత్రం నటించలేదు. ఒకవేళ తెలుగు హీరోల్లో ఎవరికైనా లిప్ లాక్ ఇవ్వాల్సి వస్తే విజయ్ కి మాత్రమే ఇస్తాను అని చెప్పడంతో వీరిద్దరి కాంబోలో సినిమా వస్తే అందులో లిప్ లాక్ సన్నివేశం ఉండే అవకాశాలు ఉన్నాయి అని చాలామంది అభిప్రాయపడుతున్నారు.



# కాంబో మూవీ నుండి అప్‌డేట్

కోలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ హీరోలు అయిన రజనీకాంత్, కమలహాసన్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. వీరిద్దరూ ఎన్నో సినిమాల్లో నటించి, అనేక విజయాలను అందుకొని, ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్నారు. అలాంటి గొప్ప క్రేజ్ ఉన్న ఇద్దరు హీరోలు ఒకే సినిమాలో నటించడం అనేది సర్వసాధారణంగా జరుగుతూ ఉంటుంది. ఇక కోలీవుడ్ ఇండస్ట్రీని చాలా సంవత్సరాల పాటు రూల్ చేసిన ఈ ఇద్దరు ఇప్పుడు ఒకే సినిమాలో నటించడానికి రెడీ అయ్యారు. ఈ సినిమాను కమల్ హాసన్ నిర్మించబోతున్నాడు. సిబి చక్రవర్తి ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నాడు. తాజాగా ఈ క్రేజీ మూవీకి సంబంధించిన సూపర్ సాలిడ్ అప్‌డేట్‌ను మేకర్స్ విడుదల చేశారు. తాజాగా ఈ మూవీ యూనిట్ వారు ఈ సినిమాకు సంబంధించిన క్రేజీ అప్‌డేట్‌ను ఫిబ్రవరి 21వ తేదీన విడుదల చేయనున్నట్లు ప్రకటిస్తూ ఓ పోస్టర్‌ను విడుదల చేశారు. మరి ఈ మూవీ యూనిట్ ఎలాంటి అనౌన్స్‌మెంట్ విడుదల చేస్తుందా అని ఎంతోమంది ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.

# సుకుమార్ డైరెక్షన్‌లోనే హీరోగా ఎంట్రీ..

ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ నటుడిగా ఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. 'ఎల్లమ్మ' సినిమాతో హీరోగా పరిచయం కానున్నారు. ఇంతకుముందే ఈ మ్యూజిక్ డైరెక్టర్.. తెరపై సందడి చేయాల్సి ఉన్నా సాధ్యపడలేదు. డైరెక్టర్ సుకుమార్- దేవిశ్రీ అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. సుకుమార్ చిత్రాలన్నింటికీ డీఎస్పీనే మ్యూజిక్ డైరెక్టర్. ఆ స్నేహంతోనే దేవిశ్రీని నటుడిగా పరిచయం చేయాలని సుకుమార్ ప్లాన్ చేశారు. కానీ, తన తండ్రి మరణంతో దానిపై దృష్టి పెట్టలేకపోయానని, అందుకే ఆ ప్రాజెక్టు ఆగిపోయిందని దేవిశ్రీ ప్రసాద్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. సుకుమార్‌తోపాటు ఇతర దర్శకులు త్రివిక్రమ్, హరీశ్ శంకర్, నిర్మాతలు దిల్ రాజు తదితరులు యాక్టింగ్ విషయంలో ప్రోత్సహించారని గుర్తుచేసుకున్నారు. ఎట్టకేలకు 'ఎల్లమ్మ'తో దేవిశ్రీ యాక్టింగ్ డ్రీమ్ నెరవేరుతోంది. హాస్య నటుడు, 'బలగం'తో సత్తా చాటిన దర్శకుడు వేణు యెల్దండి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. దైవిక అంశాలతో ముడిపడిన ఈ గ్రామీణ నేపథ్య కథలో డీఎస్పీ.. డప్పు కళాకారుడిగా కనిపించనున్నారు. ఆ మేరకు మేం షెడ్యూల్స్ ప్లాన్ చేసుకుంటాం. మిగిలిన సమయంలో మళ్లీ నువ్వు సంగీతాన్ని కొనసాగించొచ్చు' అని చెప్పారు. సంగీత దర్శకుడిగా నేను పని చేసిన తొలి సినిమా 'దేవి'. ఇప్పుడు నటుడిగా మరో దేవత చిత్రానికి వర్క్ చేస్తుండటం ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు. ఈ సినిమాకి సంగీతాన్నీ ఆయనే అందిస్తుండటం విశేషం.



# అభిషేకా.. సంజూనా?

## సూపర్-8 ఓపెనర్‌పై డైలమా



న్యూఢిల్లీ: డిఫెండింగ్ చాంప్ భారత్.. టీ20 వరల్డ్‌కప్ సూపర్-8కు సులువుగానే చేరుకొంది. ఇకపై మాత్రం పోటీ మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఓపెనర్ అభిషేక్ శర్మ హ్యాట్రిక్ డక్‌లు జట్టును తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. టోర్నీకి ముందు పరుగుల వరద పారించిన అభిషేక్.. వరల్డ్‌కప్‌లో ఖాతా కూడా తెరవకపోవడం మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది. అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో గోల్డెన్ డక్‌గా వెనుదిరిగిన శర్మ.. పాకిస్థాన్, నెదర్లాండ్స్‌పై కూడా సున్నాకే పెవిలియన్ చేరాడు. స్పిన్నర్లను ఎదుర్కోవడంలో అతడి బలహీనతను పసిగట్టిన ప్రత్యర్థులు.. తొలి ఓవర్‌లోనే శర్మను బోల్తా కొట్టిస్తున్నారు. నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌లో స్పిన్నర్ ఆర్యన్ బౌలింగ్‌లో అభిషేక్ బౌల్డ్ అయ్యాడు. బంతిని ఏమాత్రం గమనించక పోవడం, తగిన ఫుట్‌వర్క్ లేకపోవడం వల్లే అతడు వరుసగా విఫలమవుతున్నాడని విశ్లేషకులు చెబుతున్నారు. భారీ అంచనాల ఒత్తిడి కూడా శర్మ ఆటపై తీవ్ర ప్రభావం చూపిస్తోందని అంటున్నారు. ఆరంభంలోనే షాట్ ఆడే బదులు సింగిల్ తీస్తే మేలని గవాస్కర్ సూచించినా.. అతడు మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో కీలక సూపర్-8 మ్యాచ్‌ల్లో అభిషేక్‌ను జట్టులో కొనసాగించడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అతడి స్థానంలో సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా దించాలన్న డిమాండ్ క్రమంగా ఊపందుకొంటోంది. మరోవైపు శాంసన్ కూడా గొప్ప ప్రదర్శనేమీ చేయడం లేదు. అభిషేక్ అనారోగ్యానికి గురికావడంతో.. నమీబియాతో మ్యాచ్‌లో చాన్స్ దక్కించుకొన్న అతడు పెద్దగా ఆకట్టుకోలేక పోయాడు. ఇలా ఓపెనర్లు విఫలమవుతుండడంతో పవర్‌ప్లేలో ఆ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. తర్వాతి రౌండ్ మ్యాచ్‌ల్లో ఇదే రిపీటైతే.. తగిన మూల్యం చెల్లించుకోవాల్సి రావచ్చు కూడా..! కానీ, అభిషేక్‌కు మాజీ స్పిన్నర్ అశ్విన్ అండగా నిలిచాడు. ఒంటిచేత్తో మ్యాచ్‌లను గెలిపించే శర్మ లాంటి వాడిపై వేటేయడం వ్యూహాత్మక తప్పిదం అవుతుందని అన్నాడు.



# బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మెలకువలు, మార్కెటింగ్ విధివిధానాలు ,అధ్యయనాలు

### కలెక్టర్ బి. చంద్రశేఖర

దేవరకొండ ఫిబ్రవరి 19 ( వార్త వేదిక సూర్య ): గురువారం జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా, కొండమల్లేపల్లి మండలంలోని ఉద్యాన పరిశోధన కేంద్రంలో బత్తాయి రైతులతో నాబార్డు సహకారంతో ఏర్పాటు చేయనున్న రైతు ఉత్పాదక సంస్థల పై ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా బత్తాయి సాగుకు ఒకప్పుడు మంచి పేరు పొందిందని, అయితే కాలానుగుణంగా వివిధ కారణాలవల్ల జిల్లాలో బత్తాయి సాగు 41 వేలకు పడిపోయిందని అన్నారు.

ఇందుకు గల కారణాలను తెలుసుకోవడమే కాకుండా ,బత్తాయి మార్కెటింగ్ విధానాలు ఎలా ముందుకు తీసుకువెళ్లాలో చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు. బత్తాయి ద్వారా మంచి దిగుబడులు సాధించి అధిక లాభాలు పొందుతున్న రైతుల క్షేత్రాలను సందర్శించాల్సిన అవసరం ఉందని, అంతేకాక బత్తాయిలో మంచి దిగుబడులు పొందే రైతుల సహకారం తీసుకోవాలని సూచించారు. ముందుగా జిల్లాలోని బత్తాయి రైతులందరూ భూసార పరీక్షలను చేయించుకోవాలని చెప్పారు. బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి సంఘటితంగా రైతు ఉత్పాదక సంస్థలు ఏర్పాటు చేయడం ద్వారా మార్కెటింగ్ అలాగే లాభాలు పొందేందుకు నాబార్డు సహకారం అందించేందుకు ముందుకు రావడంతో రైతు ఉత్పాదక సంస్థలు ఏర్పాటు చేసుకొని వాటిని సమర్థవంతంగా నిర్వహించుకోవాలని కోరారు. మండలాలలో రైతులు సంఘటితంగా ముందుకు వస్తే ఎఫ్ పి ఓ ఏర్పాటుకు నాబార్డు పరిశీలిస్తుందన్నారు కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ రాజిరెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో 2011 లో లక్ష పైగా ఎకరాలలో బత్తాయి పంటలు సాగయ్యాయని, ఇప్పుడది 41,000 ఎకరాలకు పడిపోయిందని, మార్కెట్ సమస్యలు, దళారీల బెడద, తదితర కారణాలవల్ల బత్తాయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అయితే మార్కెట్ సమస్యను తొలగించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఉద్యాన పరిశోధనలో భాగంగా భవిష్యత్తులో బత్తాయికి ఎదురయ్యే సమస్యలపై కూడా సైంటిస్టులు దృష్టి సారించాలని,బత్తాయి లో ఉత్తమ నిర్వహణ ఫలితాల పై

రైతులకు శిక్షణ ఇవ్వాలని, విచక్షణారహితంగా పురుగు మందులు వాడకుండా అధిక దిగుబడులు సాధిస్తున్న రైతులతో ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటు చేయించి శిక్షణ ఇప్పించాలని, ఎప్పటికప్పుడు బత్తాయి రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలని ,సమిష్టిగా బత్తాయి సాగులో ఎదురయ్యే సమస్యలు ఎదుర్కొనేందుకు లాభాలు అర్జించేందుకు రైతు ఉత్పాదక సంస్థలను ఏర్పాటు చేయడం, కోల్డ్ స్టోరేజ్ వంటి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని, అన్నారు. జిల్లాలో బత్తాయి రైతుల సమస్యలపై పూర్తిస్థాయిలో విపులణాత్మక నివేదిక రూపొందించాల్సిందని తెలిపారు. కొండమల్లేపల్లి లోని ఉద్యాన పరిశోధన కేంద్రంలో నీటిపారుదల సౌకర్యాన్ని కల్పించాలని, అలాగే ఇతర సమస్యలను పరిష్కరించి రైతులకు ఉపయోగపడేలా చూడాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాష మాట్లాడుతూ నల్గొండ జిల్లాలోని బత్తాయి రైతులకు సరైన మొక్కలు లేకపోవడం, మొక్కలకు అందించే ఎరువులు సరిగా వాడకపోవడం, పంట అమ్ముకోవడంలో ఇబ్బంది వాటి వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. రైతులు సంఘటితంగా రైతు ఉత్పత్తి సంస్థగా ఏర్పడితే దానికి లైసెన్స్ వస్తుందని, అలాగే సేంద్రీయ వ్యవసాయం వల్ల లాభాలు వస్తాయని, రైతులు సేంద్రియ వ్యవసాయం, జీవ ఎరువులను వినియోగించాలని






అన్నారు . జిల్లాలో బత్తాయి తోటలను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసే విషయం ఆలోచిస్తామని, బత్తాయిలో అభ్యుదయ రైతులను గుర్తించి ఇతర రైతులకు శిక్షణ ఇప్పించాలని అన్నారు. రాష్ట్రంలో ఎం ఐ డి హెచ్ పథకం కింద రెండు సంవత్సరాల నుండి ఉద్యాన రైతులకు సహకారం అందిస్తున్నామని, ఈ సంవత్సరం 145 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నామని తెలిపారు. బత్తాయిలో గ్రేడింగ్ పద్ధతి పాటించాలని, బత్తాయి రైతులు రైతు ఉత్పాదక సంస్థలను ఏర్పాటు చేసుకోవడంలో ఉద్యాన శాఖ తరపున సహకరిస్తామని తెలిపారు.భవిష్యత్తులో వినియోగదారులు రైతుల వద్దకే వచ్చి ఉద్యాన పంటలు కొనే విధంగా టీజీ ఆర్గానిక్ పోర్టల్ ను ఏర్పాటు చేయనున్నామని దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులందరూ సేంద్రియ వ్యవసాయానికి మల్లాల్సిన అవసరం ఉందని, దీని ద్వారా భవిష్యత్తులో బత్తాయి సాగు పెరుగుతుందన్నారు.

ఆర్గానిక్ ఫర్టిలైజింగ్ సర్టిఫికేషన్ డైరెక్టర్ కిరణ్ కుమార్, నాబార్డ్ సిజిఎం గణపతి, ప్రొఫెసర్ ఆరీఫ్ ఖాన్, తదితరులు మాట్లాడారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**